


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




సీఎం జగన్‌కు ఎన్నికల సంఘం

## నోటీసు

- చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు
- 48 గంటల్లో వివరణ ఇవ్వాలని నోటీసు

4

# ఐదేళ్ల పాలన నరకం!



- అది గుర్తుచేసుకుని ఓటేయండి..
- యువతకిచ్చిన హామీలు ఏమయ్యాయి?
- మైనార్టీలకు నువ్వు చేసిందేమిటి?
- ఒంటరి జగన్.. శవాలతో వస్తున్నాడు...
- రోగి రమేష్‌ని తిరుగుటపాలో పంపండి
- మహిళలు, మైనార్టీలకు తెదేపా అండ
- పారితోషికాలు వదులుకుని వచ్చిన పవన్
- కూటమి జతకట్టింది రాష్ట్రం కోసమే..

## ఉయ్యూరు ప్రజాగళంలో చంద్రబాబు

2

79

కౌంట్‌డౌన్

## కామెంట్రీ



పింఛనులు పంచలేని తన అసమర్థత వల్ల అవ్వతాతలు చనిపోతే.. 'చంద్రబాబు నరహంతకుడంటూ' ఎదురుకోలాటానికి దిగడం జగన్‌కే చెల్లింది. తనకే సొంతమైన 'దగా, కుట్ర, కుతంత్రాల' బిరుదులను చంద్రబాబుకు ఆపాదించి మాట్లాడటం మరీ విడ్డూరం.

ఎన్నాళ్లని చెప్పగలవు
పచ్చి పాచి అబద్ధాలు!
ఎన్నినాళ్లు వేయగలవు
దగా కుట్ర కుతంత్రాలు!!

అవ్వతాత ఆత్మలపై
ఏరుతుందు పేలాలు!
విపక్షాల మానంపై
పేలుతుందు ప్రేలాపులు.!!

నిలువెత్తుల చావుతెలివి
నిన్ను చూసి సిగ్గుపడుచు..
నరంలేని నాల్క కూడ
నిన్ను తలచి దిగ్గుమనుచు!!

బాబుతోటి నీకేమిటి
పోల్చదగ్గ ఏలిక..!
పుత్తడికీ ఇత్తడికీ
ఉంటుందా.. పోలిక!!

-మహాదేవ

దేశచరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న

# ఏకైక సీఎం జగన్



- ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ ప్రతినిధిని బెదిరించారు
- ఫ్యాక్షనిస్టుకి, విజనరీకి తేడా రాష్ట్రప్రజలంతా గమనించాలి
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

5

పాత ఇసుక విధానంతో

## నిర్మాణరంగానికి గతవైభవం

6

జగన్‌రెడ్డి పేరు చెబితే గుర్తొచ్చేవి హత్యలు, అబద్ధాలు, అరాచకాలే

- గురజాల మాల్యాద్రి

- వివరాలు 9 పేజీలో..

మొదటి సారి ఓటు వేసే యువత ఆలోచించి ఓటు వేయాలి

- నీలాయపాలెం విజయ్‌కుమార్

- వివరాలు 10 పేజీలో..

కోడిగుడ్డు మంత్రి.. ఒక కి.మీ. రోడ్డు కూడా వేయలేకపోయాడు: పవన్ కళ్యాణ్

- వివరాలు 10 పేజీలో..

పార్టీ మారుతున్నామంటూ వైసీపీ తప్పుడు ప్రచారం: వేమిరెడ్డి దంపతులు

- వివరాలు 10 పేజీలో..

దళితుల్ని ఆదుకున్న ఏకైక పార్టీ టీడీపీ: బాలకృష్ణ

- వివరాలు 11 పేజీలో..

జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

ఉమ్మడి గుంటూరు జిల్లాను గుండెలపై తన్నాడు

- వివరాలు 11 పేజీలో..

చైతన్యరథం

# ఐదేళ్ల పాలన నరకం!



ఉయ్యూరు (చైతన్య రథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలంతా నరకయాతన అనుభవించారని టీడీపీ జాతీయ అధినేత నారా చంద్రబాబు అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఉయ్యూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో మాట్లాడుతూ పార్టీ నేతల్ని, కార్యకర్తల్ని, సామాజిక ఉద్యమకారుల్ని సైకో బారి నుంచి కాపాడుకోవడానికి నిద్రలేని రాత్రులు గడిపానన్నారు. ఈ సైకో తనపైనా అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టాడని, జైలునుంచి విడుదలైన తరువాత రాజమండ్రి నుంచి విజయవాడ రావటానికి 16 గంటలు పట్టిందంటే అది మీరు నాపై చూపించిన అభిమానమన్నారు. మరొక జన్మంటూవుంటే మళ్లీ తెలుగు గడ్డపై పుట్టి తెలుగు జాతికి సేవ చేస్తానన్నారు. ఆడబిడ్డలు నేను ఎక్కడికెళ్లినా ఎనలేని అభిమానం చూపుతున్నారు. దారంతా మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఏ నాయకుడూ శాశ్వతం కాదు. వారు చేసిన పనులే శాశ్వతమని చంద్రబాబు అన్నారు.

- అది గుర్తుచేసుకుని ఓటేయండి..
- యువతకిచ్చిన హామీలు ఏమయ్యాయి?
- మైనార్టీలకు నువ్వు చేసిందేమిటి?
- ఒంటరి జగన్.. శవాలతో వస్తున్నాడు...
- రోగి రమేష్‌ని తిరుగుటపాలో పంపండి
- మహిళలు, మైనార్టీలకు తెదేపా అండ
- పారితోషికాలు వదలుకుని వచ్చిన పవన్
- కూటమి జతకట్టింది రాష్ట్రం కోసమే..



## ఉయ్యూరు ప్రజాగళంలో చంద్రబాబు

### ముస్లింలకు న్యాయం చేసింది, చేసేది టీడీపీనే

మనకు కులాలు, మతాలు ముఖ్యం కాదు. రెండుసార్లు ఎన్డీయేతో పొత్తు పెట్టుకున్నాం. ఏనాడైనా ముస్లింలకు అన్యాయం జరిగిందా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా పెట్టాం. ముస్లింలకు ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. హైదరాబాద్, కడపలో హజ్‌హౌస్‌లు కట్టాం. రంజాన్ తోఫా, దుల్హన్ సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఇమామ్, మౌజమ్‌లకు వేతనాలిచ్చాం. 4 శాతం ముస్లింల రిజర్వేషన్ల అంశం సుప్రీం కోర్టులోవుంటే లాయర్లను పెట్టి కాపాడాం. నేడు బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ముస్లింలకు అన్యాయం జరుగుతుందని జగన్ అంటున్నాడు. ఆయన ఐదేళ్ల పాలనలో ముస్లింలపై దాడులు జరుగుతుంటే ఏనాడైనా నోరెత్తాడా? నంద్యాలలో రంజాన్ మాసంలో నమాజ్ చేసుకుని ఇంటినుంచి బయటికి వెళ్తున్న ముస్లిం ఆడబిడ్డను వైసీపీ నేత బురఖా ఎత్తి చూశాడు. దీన్ని ప్రశ్నించిన కుటుంబ సభ్యుల్ని చెప్పుతో కొట్టాడు. వైసీపీ నేతలకు ఎంత కండకావరం? నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడితే జగన్ ఏమయ్యాడు? అని నిలదీశారు.

### పవన్ పారితోషకం వదులుకుని వచ్చారు..

సైకో పాలన పోతేనే మన పిల్లలకు మంచి భవిష్యత్. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తుకు 3 పార్టీల్ని ఒప్పించాడు. హీరోగా పారితోషికం వదులుకుని రాష్ట్రం కోసం ముందుకొచ్చారు. అతన్ని వైసీపీ నేతలు అవమానించి మాట్లాడతారా? పవన్ పర్యటనలను అడ్డుకుంటారా? పవన్ అభిమానులు తలచుకుంటే జగన్ పరిస్థితి ఏంటి? నేను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న నాడు నేను తలుచుకుంటే జగన్ అడుగు బయటపెట్టేవాడా? నిన్నటివరకు ఆకాశంలో తిరిగిన జగన్ నేడు ఎన్నికలొచ్చాక బయటికొచ్చాడు. అతను ఆకాశంలో తిరుగుతుంటే కింద చెట్లు కొట్టేస్తున్నారు. కర్ఫ్యూ విధిస్తున్నారు. ఇదెక్కడి విచిత్రం. జగన్ వస్తే ముందు గొడ్డలి వస్తుంది, తర్వాత జగన్ వస్తారు. ఫ్యాన్ తిరగడం మానేసింది. వైసీపీ ఎన్నికల గుర్తుగా జగన్ గొడ్డలి గుర్తును పెట్టుకోవాలి అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### జగన్ శవాలతో వస్తున్నాడు

నేను ఒంటరిగా వస్తున్నానని జగన్ అంటున్నారు, కాదు శవాలతో వస్తున్నాడు. 2014లో తండ్రి లేడన్నాడు, 2019లో బాబాయి లేడన్నాడు. బాబాయిపై గొడ్డలి వేటిసింది ఎవరు? ఇప్పుడు ఫించన్లు ఇవ్వలేక వృద్ధులను చంపేసి వాళ్ల శవాలతో రాజకీయాలు చేస్తున్నారు. ఇక్కడ మంత్రి జోగి రమేష్ శవరాజకీయాలు చేస్తున్నాడు. అతని రాజకీయం ఏంటో చూస్తా. ఇతన్ని పెనమలూరు ప్రజలు తిరుగుటపాలో పంపాలి. జగన్ వద్ద ఎవరూ ఉండలేరు. అమరావతి, పోలవరం ఆగిపోయాయి. వైసీపీలో ఉంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతానని బాలశౌరి సీటిస్తానన్నా.. రాజీనామా చేశారు. పార్థసారథి అలానే టీడీపీలో చేరారు. వైసీపీలో మంచి వాళ్లకు చోటు లేదు. అందులో ఉంది బూతుల మంత్రి, గన్నవరం వంశీ, పేర్ని నాని. వీళ్లు నాయకులా? వీళ్లకు మీరు ఓటు వేయాలా? ఊర్లు ఊర్లు ఏకమై వీళ్లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. జగన్‌ని కూడా గ్రామాల్లోకి రానివ్వొద్దు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ముందుకు రావాలి. దుర్మార్గుడి చేతిలో పావులుగా మారొద్దు. రాష్ట్రం కోసమే ఎన్డీయే కూటమి పొత్తు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదు. అందుకే దూరదృష్టితో ఆలోచించి పొత్తు పెట్టుకున్నా, ఆశీర్వదించండి అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

### వీధిలైట్లు వేయలేని వాడు రాజధానులు కడతాడా?

వీధిలైట్లు వేయలేని జగన్ మూడు రాజధానులు కడతానని ప్రగల్భాలు పలికాడంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఎగువ రాష్ట్రాల్లో రిజర్వాయర్లు కడితే మనకు నీళ్లు రావు. అందుకే పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పించాం. పట్టిసీమ పూర్తి చేసి ఏడాదిలో నీరిచ్చిన పార్టీ టీడీపీ. నేను ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదు, జగన్ 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచారు. రూ.60 ఉన్న క్వార్టర్ మద్యం రూ.200కి నాసికరం అమ్ముతూ, ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. రాష్ట్రం గంజాయి ఉత్పత్తి కేంద్రంగా తయారైంది. ఐదేళ్లలో ఒక్కసారైనా గంజాయి, డ్రగ్స్‌పై జగన్ సమీక్ష చేశారా? సమాజంపట్ల బాధ్యత లేని వ్యక్తి మనకు అవసరమా? అనుభవమున్న డ్రైవర్‌ని నేను. ప్రగతి వైపు దూసుకెళ్లే బస్సు నాది. ఆ బస్సు ఎక్కితే మీరు, మీకుటుంబం సురక్షితంగా ఉంటుంది అని చంద్రబాబు అన్నారు.

### రోగి రమేష్‌ని తిరుగు టపాలో పంపండి

ఇక్కడ జోరీగ.. రోగి రమేష్ వచ్చాడు. భూరక్షణ చట్టం తెచ్చారు. భూములు జాగ్రత్త. మీ భూమి మీపేరు మీద ఉందో లేదో మీకు తెలీదు. నెంబర్లు మార్చి మీ భూములు కొట్టేస్తారు. తమ 4 ఎకరాల భూమిని కబ్జా చేస్తే కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత కుటుంబం విష తాగి ఆత్మహత్యలకు పాల్పడింది. జోగి రమేష్ కాదు రోగ్ రమేష్. ఆయన రౌడీలను పెట్టుకుని నా ఇంటిపైకి దాడికొస్తే, అతన్ని వదిలేసి పోలీసులు మా వాళ్లపై కేసులు పెడతారా? జడ్ ప్లస్ క్యాటగిరి ఉన్న నాపైనే దాడికి వస్తే, మీ పరిస్థితి ఏంటి? పెదన మొత్తం ఊడ్చేశాడు. మల్లంపూడి వంతెన నిర్మాణం కోసం రైతులనుంచి రూ.40 లక్షల డిమాండ్ చేశాడు. కృత్తివెన్నులో 80 ఎకరాలు బీఫాం భూముల్ని తక్కువ రేటుకి కొనుగోలు చేసి బినామీల తో చెరువులు తవ్వించారు. సెంటు పట్టాల్లో పేదల దగ్గర సెంటుకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వసూలు చేశారు. ఇవన్నీ భరించలేక అక్కడ ప్రజలు చీకొట్టారు. ఇక్కడ కూడా మీరు అతన్ని ఓడించి తిరుగు టపాలో పంపాలి. అలాంటి రోగికి మెడిసిన్ బోడె ప్రసాద్. ఐవీఆర్‌ఎస్‌తో మీ అభిప్రాయం తీసు కుని బోడెకి టికెట్ ఇచ్చా. ప్రజలతో ఉంటే వారికే నేను అండగా ఉంటానని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ అధికారంలోకి రాగానే

ఉచితంగా టిడ్కో ఇళ్లు కట్టి పేదలకు ఇస్తాం. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు టీడీపీ హయాంలో నాలుగులైన్ల రహదారి నిర్మించాం. బందరు రోడ్డులో రద్దీ తగ్గించడానికి పంటకాలువపై రోడ్లు అభివృద్ధి చేశాం. కడశార బ్రిడ్జి 90 శాతం పూర్తి చేస్తే మిగిలిన పనులు పూర్తి చేయలేకపోయారు. ఆ పనులు మేమే పూర్తి చేస్తాం. కృష్ణా డెల్టా ఆధునీకరణ చేస్తాం. పంటకాలువల్లో పూడిక తీస్తాం. కంకిపాడు మండలం కుందేరు బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం. పెద్ద మసీదుకు రూ.25 లక్షలిస్తే వీళ్లు క్యాన్సిల్ చేశారు. మేము రూ.50 లక్షలిస్తాం. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. మీరు మే 13 న రెండు బటన్లు నొక్కాలి. ఒకటి సైకిల్ గుర్తుపై వేసి బోడె ప్రసాద్‌ని గెలిపించాలి. రెండోది గ్లాస్ గుర్తుపై బటన్ నొక్కి జనసేన ఎంపీ అభ్యర్థి బాలశౌరిని గెలిపించాలి. రాష్ట్రం కోసం పెట్టుకున్న ఎన్డీయే కూటమి పొత్తును ఆశీర్వదించాలని చంద్రబాబు ప్రజలను కోరారు





చైతన్యరథం



# బూతులు.. దాడులు.. జగన్!

పామర్రు (చైతన్య రథం): ప్రజలు కోరుకున్నది అభివృద్ధి. సంక్షేమం. సుపరిపాలన. కాని -జగన్ రాజకీయ వైఖరి బూతులు, దాడులేనని తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఎవరెక్కువ బూతులు తిడితే వాడికి మంత్రిపదవి, ఎవరెక్కువ దాడులు చేయిస్తే వారికి పదోన్నతలు కల్పించే దారుణ పరిస్థితిలో వైసీపీ ఉందని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి గురించి ఏనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. ప్రజాగళం పేరిట నిర్వహిస్తోన్న ఎన్నికల సభల్లో భాగంగా ఆదివారం కృష్ణాజిల్లా పామర్రులో నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పెద్దఎత్తున హాజరైన జనాన్ని ఉద్దేశించి బాబు మాట్లాడుతూ -రాజధాని అమరావతి ప్రణాళిక అమలైవుంటే పామర్రు నుంచి ఔటర్‌రింగురోడ్డు 15 కిలోమీటర్ల దూరం వెళ్లి నూజివీడు, మచిలీపట్నం రోడ్డుగుండా హనుమాన్‌జంక్షన్ వద్ద కలిసేదన్నారు. ఆ ఒక్క రోడ్డుతో భూముల ధరలుపెరిగి గ్రామాలు, ప్రజల దశ దిశ మారిపోయేవన్నారు. కాని గంజాయి బ్యాచ్ అమరావతితో ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చలేనివాళ్లు మూడు రాజధానులు కడతానంటూ ఆంధ్ర రాష్ట్రంతో ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం అమలు చేయడం అంటే.. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి ఆ సొమ్మును ప్రజలకు అందచేయడమని, అది తెలుగుదేశం పార్టీ చేసిందని, చేస్తుందని అన్నారు.



'హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. పెట్టుబడులు తెచ్చా. పరిశ్రమలు ఏర్పాటు చేశా. ఐటీ కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించా. ఇక్కడి యువత ఇంకా ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోంది. కానీ, నేను మరోసారి అధికారంలోకి వచ్చివుంటే హైదరాబాద్ కంటే ధీటైన రాజధానిని నిర్మించుకునేవాళ్లం. ఇక్కడే లక్షలాది ఉద్యోగాలు వచ్చేవి'

### నీళ్లుంటేనే నాగరికత అభివృద్ధి చెందుతుంది

'29 వేలమంది రైతులు 35 వేల ఎకరాల భూములిచ్చారు. అమరావతి పూర్తిచేస్తే ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం సమకూరేది. ఆ సొమ్ముతో అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేసే అవకాశముంటుంది. జగన్‌రెడ్డి రాగానే ప్రజావేదికను కూల్చేసి విధ్వంస పాలన ప్రారంభించాడు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాడు. ఐదేళ్లలో రైతులు ఎవరైనా సంతోషంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. నీళ్లున్నందువల్లే కృష్ణా, గోదావరి డెల్టాలు బాగుపడ్డాయి. నీళ్లుంటేనే నాగరికత, అభివృద్ధి సాధ్యమవుతుంది. కానీ తర్వాత ఎగువన అనేక ప్రాజెక్టులు కట్టుకొచ్చారు. ఇప్పుడు ఖరీఫ్ వేసే పరిస్థితి లేదు. అదే సమయంలో విభజనతో పోలవరం పనులు మనకు ఇచ్చారు. కానీ, పోలవరం కంటే ముందు పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చాం. అందువల్ల సీజన్ మిస్‌కాకుండా పంటలు పండించుకునే అవకాశం వచ్చింది. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెండు పంటలకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పోలవరాన్ని గోదావరిలో కలిపేశాడు. ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేనని తేల్చేశాడు. కానీ తెలుగుదేశం అధికారంలో ఉండి ఉంటే.. ఈ పాటికి పోలవరం పూర్తయ్యేది. నీళ్లు పారాల్సిన కాల్వల్లో రైతు కన్నీరు పారుతోంది. మళ్లీ హామీ ఇస్తున్నా. పోలవరం పూర్తయితే కృష్ణా డెల్టా సస్యశ్యామలం అవుతుంది. రేపు జరిగే ఎన్నికల్లో మన ప్రగతి కోసం ఓటు వేయాల్సిందిగా కోరుతున్నా' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

- వైసీపీ రాజకీయ వైఖరిపై చంద్రబాబు నిప్పులు
- ఏపీ నిరుద్యోగానికి జగన్ విధానాలే కారణం
- రాష్ట్రంలో వైసీపీ గంజాయి మొక్కలు పీకేద్దాం
- నదుల అనుసంధానంతో కృష్ణా డెల్టాకు మహర్దశ
- సంక్షేమం కావాలా.. సంక్షోభం కావాలా?
- ప్రగతిని కాంక్షిస్తూ ప్రజలు ఓటేయాలి



## పామర్రు ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు



'జగన్ ఏలుబడిలో ఏ ఒక్క రైతైనా సంతోషంగా ఉన్నాడా? మళ్లీ రైతును రాజు చేసే బాధ్యత తీసుకుంటున్నా. ప్రతి రైతుకు అన్నదాతతో రూ.20 వేలు ఇస్తా. రైతు కూలీలు, కౌలు రైతులకు ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి ఆదుకునే బాధ్యత తీసుకుంటా. నా సంకల్పం నెరవేరడానికి ప్రతి ఒక్కరూ సహకరించండి'

### ఉద్యోగం కావాలా.. గంజాయి కావాలా?

సమైక్య రాష్ట్రంలో నాలెడ్జ్ ఎకానమీకి శ్రీకారం చుట్టినట్టే, విభజిత రాష్ట్రంలోనూ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేశానని బాబు గుర్తు చేశారు.

జగన్ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్కరికైనా ఉద్యోగమొచ్చిందా? జాబ్ క్యాలెండర్, డీఎస్సీ ఇచ్చారా? జగన్‌రెడ్డి పాలనలో ఉద్యోగాలొచ్చే పరిస్థితి ఉందా? పిల్లలకు ఉద్యోగం కావాలని కోరుకుంటారా? లేక గంజాయికి అలవాటుపడాలని కోరుకుంటారా? అభివృద్ధి చేసేశానని సైకో జగన్ చెబుతున్నాడు. కానీ, పిల్లల భవిష్యత్తుకు జగన్ పాలనలో గ్యారెంటీ ఉందా? అని ప్రశ్నించారు.



'బాబు రావాలంటే బాబు రావాల్సిందే. నేను అధికారంలోకి రాగానే ప్రతి యువకుడికి నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తా. తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. అదే సమయంలో ప్రపంచంలోని టాప్ కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించుకునే మార్గాలు చూపిస్తా'.

### ప్రజల కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకోండి

ఈ నియోజకవర్గంలో సైకిల్ గుర్తుపై ఒక ఓటు, గ్లాసు గుర్తుపై మరో బటన్ నొక్కండి. వర్లకుమార్‌రాజా, వల్లభనేని బాలశౌరిలను గెలిపించండి. సమాజంపట్ల బాధ్యతగల నాయకుడు, వైసీపీలో అరాచకాలు చూసి ఇమడలేకపోయాడు. చివరికి ఎంపీ సీటు ఇస్తామన్నా మాకొద్దంటూ బయటకొచ్చారు. అలాంటి బాధ్యత కలిగిన నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన వర్ల కుమార్‌రాజా గత ఎన్నికల్లో ఓడిపోయాడు. కానీ, పార్టీ జెండాను ఎప్పుడూ వదల్లేదు. నమ్ముకున్న వ్యక్తిని గెలిపించే వరకు వదిలిపెట్టబోను. ఇలాంటి నాయకులను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని చంద్రబాబు అన్నారు. పొత్తు ధర్మంలో భాగంగా సీటు జనసేనకు కేటాయిస్తే.. పార్టీ మాటకు కట్టుబడి ఉంటానని చెప్పిన నాయకుడు కొనకళ్ల నారాయణ. ఇది తెలుగుదేశం పార్టీ పట్టుకునే నాయకుడికి ఉండే గర్వం. దేవినేని ఉమ పార్టీ ప్రారంభం నుండి పార్టీలోనే ఉన్నాడు. సీటు ఇవ్వలేకపోతే.. మారు మాట మాట్లాడలేదు. సీటు కాదు.. పార్టీ ముఖ్యం అన్న నాయకులు వీళ్లు. వీళ్లని గుండెల్లో పెట్టుకునే బాధ్యత నాది. కొలుసు పార్థసారధి వైసీపీలో ఇమడలేకపోయాడు. అక్కడ ఉంటే.. జాతికి ద్రోహం చేసినట్లేనని బయటకొచ్చి నూజివీడు నుంచి బరిలో దిగుతున్నాడు.



'మనకు నాయకులు కావాలి. జగన్‌రెడ్డికి దబ్బులు కావాలి. గంజాయి బ్యాచ్ కావాలి. బ్లేడ్ బ్యాచ్ కావాలి. గొడ్డలి పట్టుకుని తిరిగేవారు కావాలి. నాకు ప్రజల గుండెల్లో ఉండే నాయకులు కావాలి. మీ ఓటు ఎవరికి? భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చే పార్టీకా.. భవిష్యత్తును అంధకారంలో నెట్టే పార్టీకా? అభివృద్ధికా, విధ్వంసానికా? సంక్షేమానికా, సంక్షోభానికా? విజ్ఞతతో ఆలోచించండి'.

### దళితుల్ని చంపినవారికి జగన్ సన్మానాలు

దళితుల అభ్యున్నతికి తాను పెట్టిన 27 సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశాడని చంద్రబాబు గుర్తు చేశారు. భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు, మెడికల్ సీట్లలో రిజర్వేషన్లు, స్వయం ఉపాధి పథకాలను రద్దు చేశాడు. దళితులను దగా చేశాడు. తూర్పు గోదావరిలో అనంతబాబు అనే వైసీపీ ఎమ్మెల్సీ దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని చంపేసి డోర్ డెలివరీ చేశాడు. విశాఖపట్నంలో సుధాకర్ అనే డాక్టర్ మాస్క్ అడిగినందుకు వేధించి వేధించి చంపేశారు. 188 మంది దళితుల్ని చంపేశారు. వేలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారు. దళిత వ్యతిరేకులను తరిమి కొట్టాలన్నారు. దళితులకు తెలుగుదేశం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

### ఆడబిడ్డల్ని అక్కునే చేర్చుకునే బాధ్యత నాది

45 సంవత్సరాలుగా నేను రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కష్టబడ్డానని చంద్రబాబు చెబుతూ "నాకు ఓ చెల్లెమ్మ పంపించింది. కృష్ణుడు లేనిదే భారతం, భాగవతం లేదు. చంద్రబాబు లేనిదే ఏపీకి అభివృద్ధి లేదు. బిడ్డకు తల్లి అవసరమెంతో రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవసరం అంతే.'నని. ఆ చెల్లెమ్మ స్ఫూర్తిని మనసారా అభినందిస్తున్నా. అభివృద్ధి కావాలంటే ఎన్డీఏ రావాలని బాబు అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేది సూపర్ సిక్స్ పథకాలేనని చంద్రబాబు అన్నారు.



'ఆడబిడ్డ నిధితో ప్రతి ప్రతి నెలా రూ.1500 చొప్పున ఇస్తా. తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి బిడ్డకూ రూ.15 వేలు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ వర్తింపు. ప్రతిరైతుకు ఏటా రూ.20 ఇస్తా. యువతకు నిరుద్యోగ భృతిగా రూ.3000. వృద్ధులకు ప్రతి నెలా 1న రూ.4000 పెన్షన్. ఈ నెల నుండే మీ పెన్షన్లు మొదలైనట్టు. ఇప్పుడు ఎవరైనా తీసుకోకపోతే..జులైలో అన్నీ కలిపి ఒకేసారి ఇస్తా. ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు. దివ్యాంగులకు నెలకు రూ.6000 పెన్షన్. మీ జీవితాల్లో వెలుగు నింపుతా'

# అభివృద్ధి దిశగా పేదలను నడిపిస్తా



## పామర్రు సమస్యలన్నీ పరిష్కరిస్తా

## వైసీపీని తరిమికొట్టండి: చంద్రబాబు

పామర్రు (చైతన్యరథం): ఇది ప్రజాగళం. ప్రజలగళం. దీక్ష పట్టుదల ఉంటే సామాన్యుడూ అద్వితీయ శక్తిగా మారుతారనడానికి ఎన్టీఆర్ నిదర్శనం. ఆయన ఆదర్శంగా పామర్రులో ప్రమాణం చేస్తున్నా. పేదరికంలేని రాష్ట్రాన్ని చూడాలనేది నా ఆశయం. పేదల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తీసుకుంటాను. ఈ గడ్డపై ఎంతో మంది సాహితీ, సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు చెందిన హేమాహేమీలు పుట్టారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరరావు, కెఎల రావు, మండలి వెంకట కృష్ణారావు లాంటి ఉద్ధండులు పుట్టిన గడ్డ ఇది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పుట్టిన ప్రదేశం.గంటశాల, మల్లాది రామకృష్ణ శాస్త్రి, వేటూరి సుందరరామ్మూర్తి, నార్ల వెంకటేశ్వరరావు, అక్కినేని లాంటి ఎంతో మంది పుట్టిన గడ్డ ఇది. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యన్నారాయణ పుట్టిందీ ఇక్కడే. అలాంటి తులసి మొక్కలు పుట్టిన గడ్డపై కొన్ని గంజాయి మొక్కలు పెరుగుతున్నాయి. పవిత్రమైన మట్టిని మలినం చేస్తున్నాయని, వాటిని ఏరిపారేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



'పామర్రులో కైలే అనిల్ మినీలోటస్ పాండ్ కట్టాడు. చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కానీ దోపిడీలో మాత్రం నెంబర్‌వన్. పమిడిముక్కల మండలం వీరంకిలాకులు వద్ద గ్రావెల్ మాఫియా డాన్ ఈ కైలే. సెంటు పట్టా పథకంలో రూ.16 కోట్లు మెక్కాడు. ఇళ్ల స్థలాల పంపిణీకి డబ్బులు దండుకున్నాడు. ఇసుక నుండి తైలం పిండాడు. ఎమ్మెల్యే అవినీతి.. ముఖ్యమంత్రి దోపిడీ చూశాక ఇలాంటి ప్రజా నాయకులను తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక్కడి ఎన్నికలు కైలే వర్సెస్ వర్ల. గుర్తు పెట్టుకోండి అన్నారు. డొంక రోడ్ల నిర్మాణం, సాగునీటి కాల్వల ఆధునికీకరణ ఎంతో అవసరమని బాబు అన్నారు. గతంలో నేనే భారత్ ఎలక్ట్రానిక్స్ తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాను. ఇలాంటి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తాను. ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల భూమి కేటాయించి ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాను. ఇప్పటికే స్థలాలు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాను. లంక గ్రామాలకు రోడ్లు, వంతెనలు కావాలన్నారు. వాటిని పూర్తి చేసి అన్ని లంక గ్రామాలకూ రవాణా సదుపాయాలు కల్పించి తీరుతాను. మీలో చైతన్యం కల్పించడమే బాధ్యతగా వచ్చాను. ఇంటికొకరు తెలుగుదేశం జనసేన బీజేపీ జెండాలు పట్టుకుని ఇంటింటికీ వెళ్లి ప్రజా నాయకుల్ని గెలిపించుకోవాలి. జగన్ రెడ్డిని, వైసీపీని చిత్తుగా ఓడించాలి. మన భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ కల్పిస్తుంది. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను అని చంద్రబాబు వరాలు కురిపించారు.









# సీఎం జగన్‌కు ఎన్నికల సంఘం నోటీసు

### చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు

### 48 గంటల్లో వివరణ ఇవ్వాలని నోటీసు

అమరావతి, చైతన్యరథం: సీఎం జగన్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) నోటీసులు ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం సభల్లో సీఎం జగన్ టీడీపీ అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఈనెల ఐదో తేదీన సీఈవోకు ఫిర్యాదు చేశారు. సీఎం జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆధారాలతో సహా పెన్‌డ్రైవ్‌లో సమర్పించారు. వీటిని పరిశీలించిన సీఈవో ఆ వ్యాఖ్యలు ప్రాథమికంగా కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని భావించి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు 48 గంటల్లో వివరణ ఇవ్వాలని సిఎం జగన్‌కు నోటీసులు పంపారు. ఒక వేళ ఈ సమయంలోపు స్పందించకుంటే సరైన చర్యల కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదును పంపిస్తామని పేర్కొన్నారు.

### చంద్రబాబుపై సిఎం జగన్ అనుచిత వ్యాఖ్యలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం సభల్లో సిఎం జగన్‌రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఏ తేదీన ఏవిధమైన వ్యాఖ్యలు చేశారో వీడియోలతో సహా పెన్‌డ్రైవ్‌లో ఆధారాలను వర్ల రామయ్య సీఈవోకు అందించారు. ఈనెల మూడో తేదీన పూతలపట్టు సిద్ధం సభలో సిఎం జగన్ చంద్రబాబును ప్రజలను మోసం చేయడం అలవాటుగా చేసుకున్న వ్యక్తి అని దూషించారు. ఈనెల రెండో తేదీన మదనపల్లి సిద్ధం సభలో మాట్లాడుతూ అరుంధతి సినిమాలో పశుపతి సమాధి నుండి లేచివచ్చినట్లు ఐదేళ్ల తర్వాత పసుపుపతి చంద్రబాబు పేదల రక్తం పీల్చుకుతాగేందుకు ముఖ్యమంత్రి కుర్చీని చూసి వదల బొమ్మాళీ వదలా అంటూ కేకలు పెడుతూ వస్తున్నాడని వ్యక్తిగతంగా దూషించారు. ఈనెల మూడో తేదీన పూతల పట్టు సభలో సిఎం జగన్ మాట్లాడుతూ ఈ పెద్ద మనిషి చంద్రబాబు మనిషా లేక శాడిస్టా అని ఈ సందర్భంగా అడుగుతున్నా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా నాలుగోతేదీన నాయుడపేట సిద్ధం సభలో సిఎం జగన్ మాట్లాడుతూ 31 మంది అవ్వాతాతలను చంపిన చంద్రబాబును హంతకుడు అందామా లేక అంతకన్నా పెద్ద పదమేదైనా ఉంటే అందామా అని ఆలోచన చేయమని కోరుతున్నా అని అన్నారు. ఈనెల మూడో తేదీన పూతలపట్టు సభలో సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు అనే చంద్రముఖిని పెట్టెలో బిగించి మళ్లీ లకా లకా అంటూ మన రక్తం తాగేందుకు రాకుండా కూడా జాగ్రత్త పడాల్సిన సమయం వచ్చింది అని అనుచిత వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీల విధానాలు, వారి కార్యక్రమం, పాత రికార్డు, వారి పని విధానంపైనే విమర్శలు చేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేయకూడదు. కానీ సిఎం జగన్ మాత్రం సిఎం పదవికి కూడా మచ్చ తెచ్చేలా ఇష్టానుసారంగా ప్రతిపక్ష నేత చంద్రబాబుపై వ్యక్తిగత దూషణలకు దిగారు. ప్రాథమికంగా ఈ వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని భావించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నోటీసులు జారీ చేశారు.

చైతన్యరథం

# దేశచరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక సిఎం జగన్

- ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ ప్రతినిధిని బెదిరించారు
- ఫ్యాక్షనిస్టుకి, విజనరీకి తేడా రాష్ట్రప్రజలంతా గమనించాలి
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నిప్పులు చెరిగిన నారా లోకేష్





మంగళగిరి, చైతన్యరథం: దేశచరిత్రలో గత ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొలనుకొండ ఆర్ఆర్ రచన అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాళ్లు రప్పలతో నిండిన మాదాపూర్ కళ్లముందు అభివృద్ధి చెందింది, సైబరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌తోపాటు పలు పరిశ్రమలు ఆ ప్రాంతానికి వచ్చాయి, ఈరోజు అక్కడ ఎకరా వందకోట్లు పలుకుతోంది. చంద్రబాబు నాటిన మొక్కను తర్వాత ప్రభుత్వాలు కొనసాగించడం వల్లే ఈరోజు విశ్వనగరంగా అభివృద్ధి చెందింది.

ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జగన్ గత ప్రభుత్వం ప్రారంభించిన రాజధాని, పోలవరం పనులను నిలిపేశారు, అనాలోచితంగా పిపిఎలను రద్దుచేశారు. ఫ్యాక్స్ కాన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. కులముద్రవేసి వేధించడంతో దేశంలోనే పేరెన్నికగన్న వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ ఒరిస్సా వెళ్లి 1200 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేసుకుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ట్రాన్స్ పోర్టు, క్యాంటీన్ కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ కంపెనీ ఎగ్జి క్యూటివ్‌ను నిర్బంధించారు, చివరకు ఈ విషయం పిఎంఓకి చేరి తీవ్రంగా మందలించడంతో వెనక్కి తగ్గారు. ఇలాంటి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉన్న చోట పరిశ్రమలు ఎలా వస్తాయి? జగన్ చేతగాని తనం, అహంకారం వల్లే పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి. స్వతహాగా జగన్ ఒక ఫ్యాక్షనిస్టు. బాబాయిని ఎలాచంపారో వివేకం సినిమాలో కళ్లకు కట్టినట్లుగా చూపించారు.ఎటువంటి అభివృద్ధి చెందకుండా ప్రజలు తాము విసిరే చిల్లరకోసం ఎదురుచూస్తూ ఉండాలన్నది ఫ్యాక్షనిస్టు నైజం.

## చంద్రబాబు విజన్ వల్లే లక్షలాది యువతకు ఉద్యోగాలు

జగన్ విధ్వంసక పాలనలో యువతకు ఉద్యోగాలు లేవు, చదువుకునే పిల్లలకు ఫీజు రీఎంబర్స్ మెంట్ ఎత్తేశారు, విదేశీవిద్య పథకాన్ని నాశనం చేశారు. చంద్రబాబు విజన్‌తో నిర్మించిన సైబరాబాద్ వల్ల నేడు పది లక్షలమంది యువతకు ఉపాధిలభిస్తోంది.ఫ్యాక్షనిస్టుకు, విజనరీకి ఉన్న తేడాను రాష్ట్రప్రజలంతా గమనించాలి.

గత ప్రభుత్వంలో 72శాతం పూర్తిచేసిన పోలవ రాన్ని రివర్స్ పాలనతో సర్వనాశనం చేశారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో కాఫర్ డ్యామ్, దయా ఫ్రం వాల్‌దెబ్బతిన్నాయి. చంద్రబాబు ముందు చూపుతో కట్టిన పట్టిసీమే ఈనాడు దిక్కయింది. అతి చౌకగా లభించే రెన్యువబుల్ ఎనర్జీ పిపిఎలను జగన్ రద్దుచేసి, యూనిట్ 10రూపాయలకు ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయడంవల్లే విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోం. రెన్యువల్ ఎనర్జీని ప్రోత్సహించి పద్ధతి ప్రకారం ఛార్జీలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం.ఏడాదిలోగా రాజధానికి అను సంధానంగా ఉన్న రోడ్లనిర్మాణాలను పూర్తిచేస్తాం. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో అన్నింటా డబ్బు, లాలూచీ, రాజకీయాలే. స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎపిపిఎస్సీని కూడా భ్రష్టుపట్టించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీతో టీచర్ పోస్టులను భర్తీచేస్తాం. అయి దేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.













అసెంబ్లీకి పంపండి...

# మంగళగిరిని నెం.1గా నిలబెడతా!

- కోర్టుకేసులతో అభివృద్ధిని అడ్డుకున్న ఎమ్మెల్యే ఆర్కే
- రాజధాని నిర్మాణాలతో లక్షమందికి ఉపాధి అవకాశాలు
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి, చైతన్యరథం: రాజధానిని అనుసంధానించే సీడ్ యాక్సిస్ రోడ్డును ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కోర్టు కేసులు వేసి అడ్డుకున్నారని, మంగళగిరి అభివృద్ధి పై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేసులను ఉపసంహరించుకోవాలని, 2 నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రాజధానిని అనుసంధానించే రోడ్ల నిర్మాణాలన్నీ పూర్తిచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొలనుకొండ ఆర్‌ఆర్ రచన అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణాలు తిరిగి ప్రారంభిస్తే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ కు అవకాశం ఇవ్వడంవల్ల రాష్ట్రం ఏవిధంగా నాశనమైందో విద్యావంతులంతా ప్రజలను చైతన్యవంతం చేయాలి. ముఖ్యమంత్రికి ఊరూరా ప్యాలెస్‌లు కట్టుకోవడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు. కరకట్ట కమలాసన్ రోజుకో మాట మాట్లాడతాడు. మంగళగిరికి పరిశ్రమలు వచ్చే అవకాశం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు. అవకాశం లేకపోతే గత ప్రభుత్వ హయాంలో మంగళగిరికి ఐటీ పరిశ్రమలు ఎలా వచ్చాయి? అభివృద్ధి చేయాలంటే చిత్తశుద్ధి అవసరం. అధికారంలో లేకపోయినా నేను ఒక ఐటీ కంపెనీని రప్పించి 150మందికి ఉద్యోగావకాశాలు కల్పించాను. సొంత నిధులతో 29సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాను. టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని వీవర్స్ శాలను ఏర్పాటు చేశాం. 25సంవత్సరాలుగా ఇక్కడ అధికారం అనుభవించిన మురుగుడు కుటుంబం, ఆర్కే నియోజకవర్గానికి ఏం చేశారు? నేను చేసిన అభివృద్ధిలో 10వ వంతైనా చేయగలిగారా? కార్పొరేషన్ పేరుతో మంగళగిరి-తాడేపల్లి ప్రజలపై పన్నుల భారం మోపడం తప్ప చేసిందేమీ లేదు. అధికారంలో లేకపోతే భారీగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. నాకు అవకాశం ఇస్తే మంగళగిరిని దేశంలోనే నెం.1 స్థానంలో నిలబెడతా. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుతో 40వేలమంది స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా. మంగళగిరికి ఐటీ కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలిస్తానని లోకేష్ చెప్పారు.

### యువనేత ఎదుట అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలు

కొలనుకొండ రచన అపార్ట్ మెంట్ వాసులు లోకేష్ కు సమస్యలు చెబుతూ... మా ప్రాంతంలో అప్రోచ్ రోడ్లు ఏర్పాటుచేసి రాజధాని, జాతీయ రహదారికి అనుసంధానం చేయాలి. డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలకు వెళ్లే రోడ్లు బాగుచేయాలి. ప్రభుత్వోద్యోగుల సిపిఎస్ రద్దు అంశాన్ని పరిశీలించాలని కోరారు. యువనేత లోకేష్ సమాధానమిస్తూ... అధికారంలోకి వచ్చాక బ్లాక్ డెవలప్‌మెంట్ మోడల్లో రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పార్కులు వంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. కేవలం పన్నుల కోసమే పంచాయితీని కార్పొరేషన్‌గా మార్చారు. స్థానికులతో చర్చించి మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాం. అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీకి పంపించండి, అభివృద్ధిలో దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని నిలబెడతా. చంద్రబాబు, పవన్‌తో కొట్లాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తీసుకొస్తా. ఎన్నికల రోజున కావాలని ఇబ్బందులు సృష్టిస్తారు, ఓపిగ్గా నిలబడి ఓటుహక్కు వినియోగించుకోండి. రాబోయేది రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలనే విషయం మరువవద్దని యువనేత లోకేష్ విజ్ఞప్తి చేశారు.



పాత ఇసుక విధానంతో

# నిర్మాణరంగానికి గతవైభవం



- మంగళగిరిలో కన్ స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటు చేస్తాం
- బైక్ మెకానిక్‌లకు ఆధునాతన వాహనాలపై శిక్షణ
- బైక్ మెకానిక్‌లు, ఇసుక కార్మికులతో నారా లోకేష్ భేటీ

ఉండవల్లి, చైతన్యరథం: రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ కార్మికులకు మెరుగైన శిక్షణ కోసం మంగళగిరిలో కన్ స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటుచేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, ప్రాతూరు, గుండిమెడ, పెదకొండూరు, గొడవర్రు గ్రామాలకు చెందిన ఇసుక ముఠా కార్మికులతో ఉండవల్లి నివాసంలో యువనేత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో మొదటి బాధితులు భవన నిర్మాణరంగం కార్మికులే. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత ఇసుక విధానం తీసుకువచ్చి, నిర్మాణ రంగానికి గత వైభవం చేకూరుస్తాం. జగన్ పాలనలో ఇసుక అందుబాటులో లేకుండా చేయడం, అమరావతి నిర్మాణ పనులు నిలిపివేయడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనుల్లేక వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గతంలో కార్మిక బోర్డు ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం.. నేడు జగన్ పాలనలో కార్మిక బోర్డు నిధులు రూ.2500 కోట్లు పక్కదారి పట్టించారు. అధికారంలోకి వచ్చాక కార్మిక సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయడంతో పాటు చంద్రన్న బీమా పథకం, పనిముట్లు అందజేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. ఇసుక క్వారీలు, భవననిర్మాణ రంగ కార్మికులు ఈ సందర్భంగా తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.పాత ఇసుక విధానం తీసుకురావాలి. ఇసుక క్వారీల్లో అక్రమ మైనింగ్ వల్ల భూగర్భ జలాలు పడిపోయి, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలి. యంత్రాలతో కాకుండా మాన్యువల్‌గా ఇసుకను తోడే విధంగా చర్యలు తీసుకోవాలని కోవాలి. కార్మిక బోర్డులో తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసి సాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.





### మెకానిక్‌లకు సబ్సిడీరుణాలు, చంద్రన్న బీమా

గత ఎన్నికలపుడు మంగళగిరిలో నేను గెలిస్తే ఆటోనగర్ తొలగిస్తానని దుష్ప్రచారం చేశారు, నేడు ఆటోనగర్ లను కబ్జాచేసేందుకు జీవోలు తెచ్చిన పార్టీ వైసీపీ అని యువనేత నారా లోకేష్ మండిపడ్డారు. ఉండవల్లిలోని నివాసంలో టూ వీలర్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నేడు అనేక కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. బీఎస్ 5, బిఎస్ 6, ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయి. దానికి అనుగుణంగా బైక్ మెకానిక్స్ కి శిక్షణ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా లేదా పార్లమెంట్ ని యూనిట్ గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అధునాతన పనిముట్లు అందిస్తాం. మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చాక బైక్ మెకానిక్స్ కి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వైద్యసౌకర్యం, చంద్రన్న బీమా అమలు చేస్తాం. ఆటోనగర్ లో మెరుగైన వసతులు కల్పిస్తాం. టూ వీలర్ మెకానిక్ లను అన్ని విధాల ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టూ వీలర్ మెకానిక్ లు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్‌కు కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. పనిముట్లు, షాపుల అభివృద్ధికి సబ్సిడీపై రుణాలు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటోనగర్‌లో గ్యారేజీలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. తమ పిల్లల చదువులకు ఇబ్బందులు పడుతున్నామని, జగన్ పాలనలో నిలిచిపోయిన విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.









# ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతావు జగన్?

## 32మంది అవ్వాతాతలను చంపి శవరాజకీయం చేస్తారా?

## మంగళగిరి రచ్చబండ సభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

మంగళగిరి: సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్, వీధివీధికి జె-బ్రాండ్ల మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారని, ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ప్రజలను ఓట్లు అడుగుతారని యువనేత నారా లోకేష్ నిలదీశారు. మంగళగిరి కుప్పారావు కాలనీ రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్‌కు ప్రతి ఎన్నికకు శవాలతో రాజకీయం చేయడం అలవాటుగా మారింది. 2014లో తండ్రి పేరుతో, 2019లో బాబాయి పేరుతో రాజకీయం చేశారు, ఇప్పుడు పెన్షన్ ఇవ్వకుండా 32మంది వృద్ధులను చంపేసి శవరాజకీయం చేస్తారా? కావాలనే పెన్షన్లు ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3వేల పెన్షన్ 4వేలకు పెంచి ఇళ్లవద్దకే అందిస్తాం. పెన్షన్ తోపాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా వాలంటీర్ల ద్వారా అందిస్తాం. వాలంటీర్లను వైసిపి ప్రచారానికి వాడటం వల్లే ఎన్నికల కమిషన్ వారిని పక్కనబెట్టింది.

అయిదేళ్లపాటు జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి జగన్ బయటకు రాలేదు. ప్రజలు సమస్యలపై నిలదీస్తారని 12 కి.మీ.ల ప్రయాణానికి కూడా హెలీకాప్టర్ వాడారు. కుంటిసాకులతో 6లక్షల మంది అవ్వాతాతల పెన్షన్ తొలగించారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం తొలగించిన పెన్షన్లన్నీ పునరుద్ధరిస్తాం. సుమారు 1200 కోట్లు బకాయిలు పెట్టి ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు. ఈ పథకం కింద వైద్యసేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయి. ప్రజలకు సంక్షేమం అందించాలంటే మనసు కూడా ఉండాలి. ఈ ముఖ్యమంత్రికి సాయంచేసే మనసు లేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ ద్వారా పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తాం, ఆ పరిధిలోకి రానివారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తామని లోకేష్ చెప్పారు.






- మాస్టర్ వీవర్స్‌పై కక్షపూరితంగా వ్యవహరించిన ఆర్కే
- స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆదుకుంటాం
- మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్

మంగళగిరి: మంగళగిరి అభివృద్ధిపై నాకు విజన్ ఉందని, ఎమ్మెల్యేగా గెలిచాక అహర్నిశలు కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని, రాబోయే ఎన్నికల్లో నన్ను ఎంత ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే అంతబలంగా పోరాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తెస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం కప్పురావు కాలనీ, శ్రీశైలం నగర్, కొలనుకొండ స్టేజిసెంటర్లలో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో నేను 5350 ఓట్ల తేడాతో ఓడిపోయాను. అయినా మంగళగిరి పట్టణం, రూరల్ లో నాకు మెజారిటీ ఇచ్చారు. ఓటమి నాలో కసి, పట్టుదల పెంచింది. సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశాను. 25 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన మురుగుడు కుటుంబం కానీ, ఆర్కే గానీ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం అయినా చేశారా? ఒకప్పుడు మంగళగిరి అంటే మగ్గాలు, మగ్గాలు అంటే మంగళగిరిలా ఉండేది. గతంలో 20వేల చేనేత మగ్గాలుంటే ఇప్పుడు వెయ్యికూడా లేవు. చేనేతను బతికించాలనే ఉద్దేశంతో అధునాతన మగ్గాలు ఇచ్చాం. అధునాతన పనిముట్లతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి, మార్కెటింగ్ కోసం టాటాసంస్థతో ఒప్పందం చేసుకున్నాం. పనిచేయాలనే తపనతో మంగళగిరికి వచ్చా, కరకట్ట కమలహాసన్ లా నటన నాకు రాదు. సంక్షేమం, అభివృద్ధి పనులుచేసి నేనేంటో నిరూపిస్తా. మంగళగిరి మాస్టర్ వీవర్స్ పై ఎమ్మెల్యే ఆర్కే కక్షపూరితంగా వ్యవహరించారు. వారిపై జీఎస్టీ దాడులు చేయించారు. దుకాణాలు మూసివేసేలా ఇబ్బందులకు గురిచేశారు. ఎన్నికల సమయంలో మంగళగిరికి అనేక హామీలు ఇచ్చిన ఆర్కే ఒక్కటి కూడా నెరవేర్చలేకపోయారు. 1200 కోట్లతో అభివృద్ధి చేస్తానని చెప్పి 12 కోట్లు కూడా ఖర్చుచేయలేదు.

### రాజధాని విషయంలో ఆర్కే వెన్నుపోటు

రాజధాని విషయంలో ఆర్కే మంగళగిరికి వెన్నుపోటు పొడిచారు. అమరావతి రాజధానికి జగన్ ను ఒప్పిస్తానని చెప్పి అసెంబ్లీలో 3రాజధానులకు ఓటేశారు. అమరావతి రాజధాని కోసం 39మంది శాసనమండలి సభ్యులతో పోరాడి మేము మూడురాజధానుల బిల్లు అడ్డుకున్నాం. కనీసం అసంపూర్తిగా మిగిలిపోయిన రాజధాని పనులు పూర్తిచేసినా లక్షమందికి ఉపాధి లభించేది. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి మా నినాదం. గత ఎన్నికల్లో లోకేష్ గెలిపిస్తే ఇళ్లు తొలగిస్తానని నాపై తప్పుడు ప్రచారంచేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక జగన్ ఇంటివద్ద పేదల ఇళ్లను తొలగించారు. ఆత్మకూరు, ఇప్పటం గ్రామాల్లో రోడ్డు విస్తరణ పేరుతో అర్ధరాత్రివేళ బుల్డోజర్లతో భయభ్రాంతులను చేసి పేదల ఇళ్లు కూల్చేశారు. నిరాశ్రయులకు ఇళ్లు కూడా ఇవ్వకుండా రోడ్డున పడేశారు. ప్రజాప్రభుత్వం వచ్చాక వారందరికీ ఇంటిస్థలంతోపాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. మంగళగిరి పరిధిలో ఇళ్లు లేనివారికి 20వేల పక్కా ఇళ్లు నిర్మిస్తాం.

మంగళగిరి పరిధిలో అధికసంఖ్యలో ఉన్న స్వర్ణకారులకోసం సంక్షేమ సంఘాన్ని ఏర్పాటుచేసి పనిముట్లు అందించాం. అధికారంలోకి వచ్చాక గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆర్థికసాయం అందిస్తాం. స్వర్ణకారుల కార్పొరేషన్ పై ఆర్కే సిఎంతో కేవలం ఫార్వార్డ్ లేఖ తెచ్చి నాటకమాడారు. యువగళానికి ముందు నేను మంగళగిరిలో పాదయాత్ర చేసి సమస్యలపై అధ్యయనం చేశా. అధికారంలోకి వచ్చాక దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి బట్టలుపెట్టి మరీ పట్టాలు అందజేస్తాం. భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేసి అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ప్రతిఇంటికీ తాగునీరు అందిస్తా, నియోజకవర్గవ్యాప్తంగా సిసి రోడ్లు నిర్మిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.



## లోకేష్ దృష్టికి మంగళగిరి వాసుల సమస్యలు

మంగళగిరి కుప్పారావు కాలనీ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయకపోవడంతో లక్షలు అప్పుచేసి వైద్యం చేయించుకుంటున్నాం. లక్షలు వెచ్చించి కోచింగ్ తీసుకున్నా ఉద్యోగ నోటిఫికేషన్లు లేవు, మెగా డిఎస్సీ ఏర్పాటుచేసి టీచర్ ఉద్యోగాలు భర్తీచేయాలి. ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుకావడం లేదు. పెరిగిన నిత్యావసర ధరలు భారంగా మారాయి. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని రేషన్ కార్డులు, పెన్షన్లు తీసేస్తున్నారు.

ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల భారం అధికంగా ఉంది. శ్రీశైలం కాలనీవాసులు సమస్యలను చెబుతూ ఉద్యోగుల నాలుగు సరెండర్ లీవ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. భవన నిర్మాణ కార్మికులకు పనుల్లేక ఇబ్బంది పడుతున్నాం. రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి, కొత్తరోడ్లు నిర్మించాలి. యువనేత లోకేష్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు కొనసాగించి ఉద్యోగాల కల్పిస్తాం. భారీగా పెరిగిన ఇంటిపన్నులపై సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం. మంగళగిరి నియోజకవర్గంలో బ్లాక్ డెవలప్ మెంట్ విధానంలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. మంగళగిరికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇస్తాం. అయిదేళ్లలో అన్ని సమస్యలను పరిష్కరించి మంగళగిరిని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని లోకేష్ చెప్పారు.

## ముసుగు రాజకీయాలపై

# కాపులు అప్రమత్తంగా ఉండాలి

### మంగళగిరిలో నన్ను ఓడించేందుకు 300 కోట్లు పంపారు

### కొలనుకొండ రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్

తాడేపల్లి: కులమతాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ అండ్ కో ప్రయత్నిస్తున్నారని, వారి కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం కొలనుకొండ రచ్చబండ సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కాపులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయడంతోపాటు 5శాతం రిజర్వేషన్లను చంద్రబాబు కల్పిస్తే, జగన్ వచ్చిన తర్వాత రద్దు చేశారు. కాపుల పేరుతో ఇప్పటివరకు ముసుగు రాజకీయం చేసిన కొందరు పెద్దలు ఇప్పుడు ముసుగు తొలగించి వైసిపిలో చేరారు. నన్ను మంగళగిరిలో ఓడించేందుకు ఇసుక, మద్యంలో సంపాదించిన అవినీతి డబ్బు రూ.300 కోట్లు పంపారు. మీ డబ్బుకు మంగళగిరి ప్రజలు లొంగరని లోకేష్ అన్నారు.

ఈ సందర్భంగా కొలనుకొండ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలి. కోతలు లేకుండా సంక్షేమం అందించాలి. అమరారెడ్డి కాలనీలో ఇళ్లు పీకేసిన నిరాశ్రయులకు ఇళ్లపట్టాలతోపాటు పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీలకు స్టడీ సెంటర్లు ఏర్పాటుచేయాలని కోరారు. డ్రైనేజీ, చెత్త సమస్యను పరిష్కరించాలి. వడ్డేశ్వరం వద్ద బ్రిడ్జి నిర్మించాలి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... అమరారెడ్డి కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలతో పాటు నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతి ఇంటికి తాగునీరు, సీసీ రోడ్లు నిర్మిస్తాం. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తాం.



వడ్డేశ్వరం వద్ద కొత్త బ్రిడ్జిలు నిర్మిస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం, అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.















## జగన్‌రెడ్డి పేరు చెబితే గుర్తొచ్చేవి

# హత్యలు, అబద్ధాలు, అరాచకాలే

- చంద్రబాబు పేరు చెబితే అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి గుర్తొస్తాయి
- జగన్‌రెడ్డిని మరోసారి నమ్మి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి



అమరావతి, చైతన్యరథం: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డిని మరోసారి నమ్మి ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి ధ్వజమెత్తారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పేరు చెబితే మోసాలు తప్ప ఏమీ గుర్తుకురావని జగన్‌రెడ్డి చెప్పడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి బహిరంగసభలో నారా చంద్ర బాబుపై దూషణలు, నిందలు, అబద్దాలు తప్ప తాను చేసిందేంటో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో జగన్‌రెడ్డి ఉన్నారన్నారు. తన మోసాల్ని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్దమే వంద సార్లు చెప్పి, వంద మందితో చెబుతున్నాడు. జగన్‌రెడ్డి చెప్పే అబద్దాలకు ప్రజలు ఒకసారి మోసపోయారు. మరోసారి మోసపోవడానికి ప్రజలు అమాయకులు కాదు. జగన్‌రెడ్డికి బుద్ధి చెప్ప డానికి ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. దోపిడీలు, హత్యలు, అబద్దాలు, నమ్మక ద్రోహాలు, మోసాలు, కుట్రలు కలగలిపితే జగన్‌రెడ్డి. తన అవలక్షణాల్ని చంద్రబాబుకు ఆపాదించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడన్నారు..

### చంద్రబాబు అంటేనే అభివృద్ధి, సంక్షేమం

జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు. బాబాయి హంతకులను కాపాడటం గుర్తొస్తుంది. కానీ, చంద్రబాబు పేరు చెబితే సైబరాబాద్ గుర్తొస్తుంది. లక్షలాది మందికి కల్పించిన ఐటీ ఉద్యోగాలు గుర్తొస్తాయి. జగన్‌రెడ్డి పేరు చెబితే గోదావరిలో మునిగిన పోలవరం, ఇసుక మాఫియాకు బలైపోయిన అన్నమయ్య డ్యాం గుర్తొస్తుంది. అదే చంద్రబాబు పేరు చెబితే పరుగులు పెట్టిన పోలవరం గుర్తొస్తుంది. నదుల అనుసంధానం గుర్తొస్తుంది. శరవేగంగా పూర్తైన 23 ప్రాజెక్టులు, 32ఎకరాలకు నీరివ్వడం గుర్తొస్తుంది. చంద్రబాబు పేరు చెబితే తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు, నగరి, శోమశిల, ముచ్చుమర్రి గుర్తొస్తాయి. చంద్రబాబు సాగునీటి ప్రాజక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే.. జగన్‌రెడ్డి ఖర్చు చేసింది రూ.12 వేల కోట్లు మాత్రమే. జగన్‌రెడ్డి పేరు చెబితే 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి మోపిన రూ.68 వేల కోల బాదుడు, మోటార్లకు మీటర్లు గుర్తొస్తాయి. చంద్రబాబు పేరు చెబితే కోతలు లేని విద్యుత్ సరఫరా గుర్తొస్తుంది. 15 వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల ప్లాంట్లు గుర్తొ స్తాయి. జగన్‌రెడ్డి పేరు చెబితే.. జే బ్రాండ్స్ కల్తీ మద్యం, 30 లక్షల మంది అనారోగ్యం బారిన పడటం గుర్తొస్తుంది. 30 వేల మంది ప్రాణాలొదిలిన విధానం గుర్తొస్తుంది. చంద్రబాబు పేరు చెబితే నాణ్యమైన మద్యం, తక్కువ రేట్లకు అందించడం గుర్తొస్తుంది. చంద్రబాబు హయాంలో ఉచిత ఇసుకతో రూ.1000 ఉన్న ట్రాక్టర్ ఇసుకను జగన్ రెడ్డి ఇసుక మాఫియా రూ.5000కు పెంచాడు. 40 వేల మంది భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డున పడేయడం గుర్తొస్తుంది. జగన్ రెడ్డి పేరు చెబితే.. అమరరాజాపై దాడి, సోలార్ ప్లాంట్లపై దాడి, పెట్టుబడులు, పరిశ్రమల తరిమివేయ డం గుర్తొస్తుంది. చంద్రబాబు పేరు చెబితే కియా, ఇసుజు, హీరో, అశోక్ లేల్యాండ్ లాంటి పెట్టుబడులు, పరిశ్రమలు గుర్తొస్తాయి. తద్వారా కల్పించిన లక్షలాది ఉద్యోగాలు గుర్తొస్తాయి. జగన రెడ్డి పేరు చెబితే విశాఖ రైల్వే జోన్ కు భూములివ్వకుండా ఉత్తరాంధ్ర వాసుల చిరకాల కలను చిదిమేయడం గుర్తొస్తుంది. రూ.40 వేల కోట్ల విలువైన భూములు కొట్టేయడం గుర్తొస్తుం ది. రుషికొండకు కొట్టిన బోడిగుండు గుర్తొస్తుంది.

చంద్రబాబు పేరు చెబితే హుధూద్ నుండి విశాఖ ను కాపాడిన విధానం గుర్తొస్తుంది. పరిశ్రమలు తెచ్చిన విధానం గుర్తొస్తుంది. ఆర్థిక నగరంగా, ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దిన విధానం గుర్తొస్తుంది. జగన్‌రెడ్డి పేరు చెబితే నవ మోసాలు, హత్యలు, రూ.10 ఇచ్చి రూ.100 కొట్టే యడం గుర్తొస్తుంది. ధరలు పన్నులు ఛార్జీలు, అప్పుల మోతతో పేద కుటుంబాలపై మోదిన రూ.8 లక్షల భారం గుర్తొస్తుంది. చంద్రబాబు పేరు చెబితే.. సొంత కాళ్లపై నిలబెట్టిన సంక్షేమం గుర్తొస్తుంది. కార్పొరేషన్ల తో కల్పించిన స్వయం ఉపాధి, ఇన్నోవా కార్ల లాంటి పథకాలు గుర్తొస్తాయి. జగన్‌రెడ్డి పేరు చెబితే లూటీ కోసం చేసిన రూ.12 లక్షల కోట్ల అప్పు గుర్తొస్తుంది. చంద్రబాబు పేరు చెబితే సంపద సృష్టి గుర్తొస్తుంది. 5 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ గుర్తొస్తుంది. 5.13 లక్షల ఉద్యోగాల కల్పన గుర్తొస్తుంది.

### పేదలను సొంత కాళ్లపై నిలబెట్టిన చంద్రబాబు

సంక్షేమానికి రూ.2.70లక్షల కోట్లు ఖర్చు చేశానని చెప్పిన జగన్‌రెడ్డి.. రూ.12లక్షల కోట్ల అప్పులు, ఐదేళ్ల లో వచ్చిన ఆదాయం అంతా ఏమైంది. ఆ సొమ్మంతా ఎవరి జేబులోకి చేరింది.? ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు ఇన్నోవా కార్లు అందించి డ్రైవర్లను ఓనర్లు చేసిన ఘనత చంద్రబాబుది. వాహన మిత్రతో రూ.10 వేలు ఇచ్చి జరిమానాలు, పెట్రోల్ డీజిల్ ధరలతో రూ.లక్ష కొట్టేస్తున్న ఘనత జగన్ రెడ్డిది. పేదల్ని నిరుపేదల్ని చేసి, వారిని ఓటు యంత్రాలుగా చూసే దుర్మార్గుడు జగన్ రెడ్డి. పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టిన పేదల పక్షపాతి చంద్రబాబు. పేదల జేబులు కొట్టేస్తున్న జగన్ రెడ్డిని మించిన పెత్తందారులెవరైనా ఉన్నారా? చంద్ర బాబుపై నిందలేయడం మాని.. ఐదేళ్లలో సాధించింది ఏమైనా ఉంటే చెప్పుకో.

### ఓటమి తప్పదని తెలిసి డైవర్షన్ పాలిటిక్స్

చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం తపిస్తున్నాడు. తెలుగువారిని, తెలుగు జాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపాలని ప్రయత్నిస్తుంటే.. కామకేళి అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలి. కామ కేళి డాన్సులు వేసే అంబటి లాంటి ఆంబోతు లకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు. జగన్ రెడ్డి ముఠా మోసాలు, అబద్దాలు, హత్యా రాజకీయా లపై ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఇప్ప టికే జగన్‌రెడ్డి దగ్గరుండే బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులంతా తెలుగుదేశంతోనే సామాజిక న్యాయం సాధ్యమని గుర్తించి టీడీపీతో కలిసి నడుస్తున్నారు. ఓటమి కళ్ల ముందు కనిపిస్తుండడంతో.. ఏం చేయాలో తెలియక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. మైండ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలంతా ఏకమై తరిమేందుకు సిద్ధమైపోయారు.నీ మోసపూరిత హామీలు,నీ మోసపూ రిత జిమ్మిక్కుల్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని మాల్యాద్రి పేర్కొన్నారు.

| జగన్‌రెడ్డి | చంద్రన్న |
|---|---|
| గొడ్డలివేటు - హంతకులకు రక్షణ | సైబరాబాద్ - లక్షలాది ఐటీ ఉద్యోగాలు |
| పోలవరం, అన్నమయ్య డ్యాం గంగపాలు | పోలవరం పరుగులు, నదుల అనుసంధానం |
| 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంపు - కరెంటు కోతలు | విద్యుత్ ఛార్జీలు పెంచకుండా కోతలు లేని కరెంటు సరఫరా - 15 వేల మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ల స్థాపన |
| విషపూరిత మద్యం - 30 వేల మంది ప్రాణాలు బలి<br>- ఓం ప్రతాప్ హత్య - లక్ష కోట్ల దోపిడీ | నాణ్యమైన బ్రాండెడ్ మద్యం తక్కువ ధరల్లోనే |
| ఇసుక మాఫియా - రూ.1000 ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలకు<br>40 వేల మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దూరం | ఉచిత ఇసుక<br>డ్వాక్రా మహిళలకు భాగస్వామ్యం |
| కియా అనుబంధ పరిశ్రమలు, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమివేత | కియా, ఇసుజు, అశోక్ లే ల్యాండ్, హీరో లాంటి పరిశ్రమల స్థాపన |
| విశాఖ రైల్వే జోన్‌కు భూములివ్వని వైనం | 12 కేంద్ర సంస్థలు ఏపీలో ఏర్పాటు |
| నవ మోసాలు - హత్యలు<br>రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేయడం<br>ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం | సొంత కాళ్లపై నిలబెట్టేలా సంక్షేమం<br>ఇన్నోవా కార్లు లాంటి పథకాలతో స్వయం ఉపాధి |
| అప్పులు రూ.12 లక్షల కోట్లు | సంపద సృష్టి, రూ.5 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ - 5.13 లక్షల ఉద్యోగాల కల్పన |

# జగన్‌రెడ్డి పాలనలో సాగునీటి రంగం నిర్వీర్యం

### మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): ఓవైపు మాడు పగిలేలా సూరీడు చిర్రెత్తిస్తుంటే... మరోవైపు చెరువులు ఎండి గుక్కెడు నీరు దొరక్క జనం అల్లాడుతున్నారు. మిగతా అవసరాల కోసం అటుంచితే... కనీసం గొంతు తడుపు కునేందుకు కూడా నీరు లేదు. 'నీరో రామచంద్రా' అని గగ్గోలు పెడుతున్నారని, అస్తవ్యస్త విధానాలతో జగన్మోహన్‌రెడ్డి సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారని ఏపీ జలవనరుల శాఖ మాజీ మంత్రి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మండి పడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో నీటి ఎద్దడి ముప్పు పొంచి ఉందని, పల్లెలు, పట్టణాల్లో త్రాగునీటి కోసం ఇక్కట్లు తప్పడంలేదన్నారు. పులిచింతలను ఎండబెడితే ప్రజల గొంతు తడిచేదెలా? ప్రశ్నించారు. నీటి నిర్వహణ లోపం ప్రజలకు శాపంగా మారిందని విమర్శించారు.

ప్రణాళిక లేని నీటి విడుదల, ఉన్న వనరులను వినియోగించు కోకపోవడమే నేటి దుస్థితికి కారణమని మండిపడ్డారు. డెల్టా రెండో పంటకు నీరు ఇవ్వకుండా విరామం ప్రకటించారని, ఆలస్యంగా నాట్లు వేసిన ఖరీఫ్ పంటలను ఎండబెట్టారని, అయినా ప్రజలకు త్రాగటానికి త్రాగునీరు లేదన్నారు. సొంత ప్రయోజనాలు తప్ప ప్రజా అవసరాలు పట్టని వైయస్ జగన్మోహన్రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ తన చెల్లెళ్ల ప్రశ్న లకు సమాధానం చెప్పాలని దేవినేని ఉమ అన్నారు. బాబాయి హత్యను గుండెపోటుగా మార్చాలనుకుంటే అది కాస్తా గొడ్డలిపోటుగా బయటపడిందని ఆయన ఆరోపించారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా కేసును నీరుగార్చారని, నిందితుల అరెస్టును సైతం వ్యవస్థలను ఉపయోగించి అడ్డుకున్నారని ఆరోపించారు. సొంత చెల్లెళ్లకు అన్యాయం చేసినవాడు రాష్ట్రానికి ఏ న్యాయం చేస్తాడు అని, హంతకులు అధికారంలో ఉండకూడదు.. జగనన్నను ఓడించండి అంటున్న ఆయన చెల్లెళ్లకు జగన్మోహన్‌రెడ్డి ఏం సమాధానం చెప్తాడని ప్రశ్నించారు.

# మొదటి సారి ఓటు వేసే యువత ఆలోచించి ఓటు వేయాలి

- రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబుతోనే సాధ్యం
- జాబు రావాలంటే బాబు రావాల్సిందే
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

అమరావతి, చైతన్యరథం: ఎన్నికల కాలం దగ్గర్లోనే ఉంది కాబట్టి ఓటు వేసే యువత ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరికి ఓటు వేస్తే యువత భవిష్యత్తు, ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తల్లి దండ్రులు కలలను నిజం చేసేలా యువత ఉద్యోగాలు చేయాలని, జాబు రావాలంటే బాబు రావాల్సిందేనని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఎలా బాగుపడింది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో ఎలా నాశనమయ్యింది అనేది యువత, ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం జీవనోపాధి కల్పించిందో,పరిశ్రమలు తెచ్చిందో, ఉద్యోగ అవకాశాలు, సంపద సృష్టించిందో, వ్యాపార అవకాశాలు కల్పించిందో అందరూ తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014-19 టీడీపీ ప్రభుత్వంలో ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారని, 60ఏళ్ల కాలంలో మిగిలిన ప్రాంతాల్లో లేనన్ని విధంగా 100 పరిశ్రమలు తీసుకొచ్చారని, వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని, ఉన్న పరిశ్రమలను కూడా తరిమికొట్టిందని తెలిపారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ "2014 తర్వాత రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో పరిశ్రమలొచ్చాయి. విభజన ముందు వరకు ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని లేదు, సచివాలయం లేదు, అసెంబ్లీ లేదు, హైకోర్టు లేదు, చెప్పుకోదగ్గ గొప్ప పట్టణాలు కూడా లేవు. చదువుకున్న యువత ఉద్యోగాలు చేయాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేది. అప్పట్లో ఏపీలో గొప్ప ప్రదేశాలు ఉన్నాయంటే వైజాగ్, విజయవాడ మాత్రమే. విభజన ముందు వరకు రాష్ట్రంలో వైజాగ్ చుట్టుపక్కల ఉన్న కొన్ని పబ్లిక్ సెక్టార్ పరిశ్రమలు, పోర్టు, స్టీల్ ప్లాంట్, ఫార్మా, రాయలసీమలో కొన్ని సిమెంట్ పరిశ్రమలు ఉండేవి. ఆ తర్వాత వచ్చిన శ్రీ సిటీలో కొన్ని కొత్త పరిశ్రమలు మాత్రమే ఉండేవి. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాలు కోసం బయటకు వచ్చిన యువతకు లక్షల మంది ఇంజినీర్లు, గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లకు ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు చంద్రబాబు కల్పించారు.

### 2014-19 మధ్యలో వచ్చిన పరిశ్రమలు

తెలుగుదేశం పార్టీ ఐదేళ్లలో అద్భుతాలు చేసి చూపించింది. హైదరాబాద్ మినహా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన పరిశ్రమలు 60 ఏళ్లలో మిగిలిన ఏ ప్రాంతాల్లో రాలేదు. ప్రభుత్వాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి పరిశ్రమలు, పెట్టుబడులను సృష్టించుకునే విధానాన్ని బట్టే ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు. గత ఐదేళ్లలో 100 పరిశ్రమలు వరకు రాష్ట్రానికి వచ్చాయి వాటిలో ముఖ్యమైనవి అనంతపురంలో కియా కార్లు, హీరో



హోండా, ఇసుజు, శ్రీసిటీ, విజయవాదలో లారీ పరిశ్రమ, ఎలక్ట్రానిక్, జియో ఫోన్లు, ఐ ఫోన్లు, టీవీఎస్, ఏషియన్ పెయింట్లు, బర్జర్ పెయింట్స్, రామ్ కో సిమెంట్స్, ఫ్లోరా, చెట్టినాడ్ సిమెంట్స్, కళ్యాణి స్టీల్, కోకో కోలా, బ్రిటానియా, తిరుపతి చుట్టు పక్కల కొన్ని టెలిఫోన్ కంపెనీలు ఇలా వందల పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది.

### ముఖ్యమంత్రి అంటే ఎలా ఉండాలి

ముఖ్యమంత్రి అంటే శంకుస్థాపనలకు వెళ్లి రిబ్బన్ కత్తిరించి రావడం కాదు, ఒక విజన్ ఉండాలి. 70 ఏళ్ల వయసులో కూడా పొద్దున్నే వచ్చి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి దావోస్‌లో గడ్డ కట్టే చలిలో కూడా వారంపాటు ఓపిగ్గా ఉండి పరిశ్రమల గురించి, రాష్ట్రం గురించి రాష్ట్రంలో అమలయ్యే హామీలు గురించి చర్చిస్తూ పలు అధికారులను కలుస్తూ రాష్ట్ర బాగోగుల గురించి వివరిస్తూ, సంపద సృష్టించే విధంగా పరిపాలించి, రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి చంద్రబాబు.

### 2019 రాక్షస పరిపాలన

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని నాశనం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు తరిమికొట్టారు. 150 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ రిలయన్స్, శ్రీకాకుళంలో ఫుడ్ ప్రాసెసింగ్, విశాఖలో లూలు కంపెనీ, 70 వేల కోట్ల డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, హెచ్ఎస్‌బీసీ, ఆక్వా కంపెనీలు, ఐటీ కంపెనీలు, సింగపూర్ స్టార్టప్ కంపెనీలు, అమరావతి ప్రజా రాజధానిలో కంపెనీలు, గుంటూరులో సంఘం డెయిరీ, ఏషియన్ పేపర్ పల్ప్, సోలార్ కంపెనీలు, రిలయన్స్, హెరాలీ టెక్, అమర్ రాజా, ఇలా కొన్ని పరిశ్రమలను తరిమికొట్టిన ఘనత జగన్ రెడ్డిది.

### రాజధాని లేని రాష్ట్రం

అమరావతిలో ప్రజా రాజధానిని కట్టి యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనుకున్న చంద్రబాబు కలను జగన్మోహన్ రెడ్డి నాశనం చేశాడు. ఆంధ్రప్రదేశ్ ను రాజధాని లేని రాష్ట్రంగా చేశారు. అమరావతిలో భూముల్ని స్మశానాలు, ఎడారులతో పోల్చారు. రైతులు చేస్తున్న ఉద్యమాన్ని ఆపడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇలా ఎన్నో అరాచకాలు చేసి రాష్ట్రాన్ని నాశనం చేశారు. అందుకే ఇప్పుడు కొత్తగా ఓటు వేయబోతున్న యువత ఆలోచించి ఓటు వేయాలి. రాష్ట్రం బాగుపడాలంటే మీ ఓటు హక్కుతోనే సాధ్యం. యువతకు జాబు రావాలంటే బాబు రావాలని" అని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# కోడిగుడ్డు మంత్రి.. ఒక కి.మీ. రోడ్డు కూడా వేయలేకపోయాడు: పవన్ కళ్యాణ్



అనకాపల్లి, చైతన్యరథం: "అనకాపల్లి అంటే అందరికీ బెల్లం గుర్తొస్తుంది. కానీ, ఇప్పుడు అనకాపల్లి కోడి గుడ్డు పేరు వింటున్నాం. కోడి గుడ్డు పెట్టింది. ఇంకా పొదుగుతూనే ఉంది వైకాపా కోడి... ఈ జిల్లాకు ఒక డిప్యూటీ సీఎంను, ఐదు పోర్టు ఫోలియోలకు మంత్రిని, ఒక విప్‌ను ఇచ్చింది. కానీ, ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా వేయలేకపోయింది"అంటూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఉద్దేశించి పవన్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి అనకాపల్లిలో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జగన్ ఒక సీఎం కాదు... సారా వ్యాపారి, ఇసుక దోపిడీ దారు అని ధ్వజమెత్తారు. "నా ఒక్కడి ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదు. మంత్రి పదవి కోరుకుంటే ఎప్పుడో వచ్చేది. కానీ, నాకు పదవులు ముఖ్యం కాదు... రాష్ట్ర భవిష్యత్ ముఖ్యం. ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా దశాబ్ద కాలం పాటు పార్టీని నడపడం అంత సులభం కాదు. అయినా సరే,మీ భవిష్యత్తు బాగుండాలనే ఆకాంక్షతోనే పనిచేస్తున్నా. ఈరోజు ఎక్కడికి వెళ్లినా నాకు అశేష ప్రజాభిమానం ఉంది. ఇంత ప్రజాభిమానాన్ని మా పార్టీకే సొంతం చేసుకోవాలన్న స్వార్థం ఉంటుంది. కానీ, స్వార్థాన్ని దాటి మీకోసం వచ్చా. కూటమి ప్రభుత్వం రావాలంటే ఒక్క తప్పు కూడా జరగకూడదు. అన్ని శక్తులు కలవాలి. అందుకే... 21అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలతో సరిపెట్టుకున్నాం. అనకాపల్లి పార్లమెంట్ స్థానం జనసేనది అయినప్పటికీ కేంద్ర నాయకత్వం అభ్యర్థన మేరకు వదులుకోవాల్సి వచ్చింది. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ఉద్యోగులకు న్యాయం చేస్తాం. ఉద్యోగులకు పింఛను ఎంత ముఖ్యమో నాకు తెలుసు. సీపీఎస్ సమస్యకు పరిష్కారం చూపుతాం" అని పవన్ హామీ ఇచ్చారు.

# జగన్ మళ్లీ గెలవడం కష్టమే: ప్రశాంత్ కిషోర్

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయాలపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం చాలా కష్టమని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ఆయన... ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎంతో జగన్‌ను పోల్చారు.

"ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ లాగే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బదులు నియోజకవర్గాలకు 'ప్రొవైడర్' మోడ్‌లోనే జగన్ ఉండిపోయారు. ఒకప్పటి చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే సరిపెట్టడం తప్పితే ఇంకా ఏం లేదు. ప్రజలకు నగదు బదిలీ చేశారు. కానీ, ఉద్యోగాలు కల్పించడం, రాష్ట్రాభివృద్ధిని మరింత ఊతమిచ్చేందుకు ఏమీ చేయలేదు" అని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన ఓ సదస్సులోనూ జగన్ ఓటమి ఖాయమని పీకే చెప్పిన విషయం తెలిసిందే. ఇక జాతీయ స్థాయిలో భాజపా విజయావకాశాలపై ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్ కలిపి మొత్తంగా 204 లోక్‌సభ స్థానాలుంటే 2014 లేదా 2019లో భాజపా ఇక్కడ 50 సీట్లకు మించి సాధించలేదని గుర్తుచేశారు. 2014లో 29 చోట్ల, 2019లో 41 స్థానాల్లో కాషాయ పార్టీ గెలుపొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరగనున్న విషయం తెలిసిందే.

# పార్టీ మారుతున్నామంటూ మాపై వైసీపీ తప్పుడు ప్రచారం

- వస్తున్న ఆదరణను తట్టుకోలేకే దుష్ప్రచారం
- టిడిపిలో మాకు గౌరవం ఉంది
- వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు, చైతన్యరథం: తాము పార్టీ వీడుతున్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీని వీడే ప్రసక్తే లేదని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు తేల్చి చెప్పారు. ఆదివారం నెల్లూరులోని వేమిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డిఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియాలో తాము తెలుగుదేశం పార్టీని వీడుతున్నట్లు, తిరిగి వైసీపీలో చేరుతున్నట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అది అంతా అబద్ధమని, తాము తెలుగుదేశం పార్టీ తరపునే పోటీ చేస్తున్నామన్నారు. తమకు వస్తున్న అశేష అభిమానాన్ని తట్టుకోలేక.. అవతల పార్టీ నుంచి భారీగా మా పార్టీలో చేరే విషయాన్ని జీర్ణించుకోలేక ఈ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా జరిగే మా విజయాన్ని అంగీకరించలేక, వాళ్ల ఓటమిని ఒప్పుకోలేక మాపై నమ్మకం పెట్టుకున్న ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలా చేస్తున్నారన్నారు. మేము వైసీపీ పార్టీలోకి తిరిగి వెళుతున్నామని అబద్ధపు ప్రచారాలు సృష్టిస్తున్నారన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కొందరు వైసీపీ పార్టీ నేతలు పనిగట్టుకుని మరీ తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మాకు టిడిపిలో పార్టీలో ఎలాంటి ఇబ్బంది లేదని, అందరితోనూ మంచి సఖ్యత ఉందని, పార్టీలో మాకు గౌరవం ఉందని తెలిపారు. మా విజయం మీద ఎలాంటి అనుమానం లేదని, ప్రజల నుంచి వస్తున్న స్పందనే అందుకు నిదర్శనమన్నారు. కావున తెలుగుదేశం పార్టీ అభిమానులకు, మా కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఒకటే మాట చెబుతున్నామని, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# ఇంటింటికీ ప్రచారంపై స్పష్టతనివ్వండి

**ఈసీకి ఎంపీ కనకమేడల లేఖ**

అమరావతి, చైతన్యరథం: ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీకి కూడా ముందస్తు అనుమతి తీసుకోవాలన్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలపై టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అభ్యంతరం తెలిపారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. డోర్ టు డోర్ ప్రచారం, కరపత్రాల పంపిణీ విషయంలో రాష్ట్ర ఎన్నికల అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని 10రోజుల క్రితం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరినా ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వలేదని ఆ లేఖలో కనకమేడల పేర్కొన్నా రు. నెల్లూరు రూరల్‌లో ఇంటింటి ప్రచారానికి వెళ్లిన టీడీపీ వారిపై ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు అభ్యంతరాలు తెలిపారని, తప్పుడు భాషతో దూషిం చారని తెలిపారు. ప్రతి రోజూ ప్రతి గ్రామంలో, ప్రతివార్డులో ప్రచారంకోసం అనుమతి తీసుకోవడం సాధ్యంకాదని... కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ తరహా ఉత్తర్వులు ఎన్నడూ ఇవ్వలేదన్న విషయాన్ని కనకమేడల గుర్తు చేశారు.

### గన్నవరంలో టీడీపీ కార్యకర్తలపై దాడి

గన్నవరం: కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో తెదేపా కార్యకర్తలపై వైకాపా నాయకులు దాడికి పాల్పడ్డారు. తెదేపా కార్య కర్తల ఇళ్లపై కర్రలు, రాళ్లతో దాడికి దిగడంతో బేతాళ రవి, ఈశ్వర్‌లు గాయపడ్డారు. క్షత గాత్రులను గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెదేపా నాయకులు అక్కడికి చేరుకుని మెరుగైన వైద్యం ఇద్దరినీ విజయవాడ ఆసుపత్రికి తరలించారు. గన్నవరం పోలీసులు బాధితుల నుంచి వివరాలు సేకరించారు.

### ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఈసీ సోషల్ మీడియా క్యాంపెయిన్

ఢిల్లీ: ప్రజాస్వామ్య పండుగ యావత్ దేశం సిద్ధమవుతున్నది. మరో వైపు రాజకీయ పార్టీలో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. అదే సమయం లో ఓటింగ్ శాతాన్ని పెంపుపై దృష్టి సారిస్తున్నది. ఇందుకోసం ఎన్నికల సంఘం సోషల్ మీడియాలో విభిన్నంగా ప్రచారం చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి యువ,పట్టణ ఓటర్లను ప్రోత్సహించేందుకు 'ఆప్‌ఏక్‌హై' క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టింది. సార్వత్రిక ఎన్నికలు ఏడు విడతల్లో జరుగున్న విషయం తెలిసిందే. తొలి విడత ఈనెల 19న మొదలు కానుండగా.. చివరి దశ పోలింగ్ జూన్ 1న ఉంటుంది. ఎన్నికలఫలితాలను జూన్ 4న ప్రకటించనున్నది. ఈక్రమంలో ఎన్నికల సంఘం యువ ఓటర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నది. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రావాలని పిలుపునిచ్చింది. 'ఆప్ ఏక్ హై' క్యాంపెయిన్‌లో భాగంగా ఓటింగ్ యంత్రాంగంతో సహా ఎన్నికల ప్రక్రియ ప్రాధాన్యాన్ని వివరించే ప్రయత్నం చేసింది. అదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకుండా నిరోధించేందుకు ఎన్నికల సంఘం 'వెరిఫై బిఫోర్ యు యాంప్లిఫై' కార్యక్రమానికి సైతం శ్రీకారం చుట్టింది.

### విస్తారా ఎయిర్‌లైన్స్‌కు వరుస షాక్‌లు

ఢిల్లీ: టాటాగ్రూప్ నేతృత్వంలోని ఏవియేషన్ కంపెనీ విస్తారాను గత కొద్దిరోజులుగా సమస్యలు వెంటాడుతున్నాయి. పైలెట్ల రాజీనామాలు..సామూహిక సెలవులతో వందలాది విమానాలు రద్దయ్యా యి. ఈ క్రమంఓలనే కంపెనీకి తాజాగా డీజీసీఏ షాకిచ్చింది. పైలట్ల శిక్షణకు సంబంధించి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నోటీసు జారీచేసింది. కంపెనీ పైలట్ శిక్షణ ఉల్లంఘనలకు పాల్పడిందనే ఆరోపణల నేపథ్యంలో నోటీసులు ఇచ్చింది. పైలట్లకు శిక్షణ ఇచ్చే ప్రక్రియలో జీరో ఫ్లైట్‌టైమ్ ట్రైనింగ్‌లో భాగంగా పైలట్లు వివిధ రకాల విమానాలను నడపడానికి శిక్షణ పొందుతారు. ఇందులో పైలట్లు అనేక దశల్లో శిక్షణ పొందాల్సి ఉంటుంది. అయితే, ఈ ప్రక్రియలపై డీజీసీఏ ప్రశ్నలు లేవనెత్తింది. జీరో ఫ్లైట్ టైమ్ ట్రైనింగ్‌లో భాగంగా విస్తారా పైలట్లు బోయింగ్ 787 విమానాలను నడపాల్సి ఉంది. అయితే,నిబంధనలను ఉల్లంఘించినందుకు నోటీసుల నేపథ్యంలో శిక్షణ తాత్కాలికంగా నిలిచిపోయింది.

# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## ఉమ్మడి గుంటూరు జిల్లాను గుండెలపై తన్నాడు

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- అమలుకు నోచుకోని 85శాతం గత హామీలు
- మరో మోసం చేయడానికి జగన్‌రెడ్డి బస్సుయాత్ర
- జిల్లాకు ఇచ్చిన 23 హామీల్లో 100% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర నేడు ఉమ్మడి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జిల్లాలో రెండు రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్న జగన్‌రెడ్డి నర్సారావుపేట, చిలకలూరిపేట, గుంటూరు, సత్తెనపల్లి, పెదకూరపాడు, తెనాలి, మంగళగిరిలో పర్యటించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్ధాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్ రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### గుంటూరు జిల్లాను గుండెలపై తన్నాడు

గత పాదయాత్రలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 23హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. అంటే 100శాతం హామీలు అమలుకు నోచుకోలేదు. ప్రకాశం జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. కొమ్మమూరు, ఉప్పాపురం హైలెవల్ కెనాల్ పనులు ఆధునీకరిస్తాం.
2. పొన్నూర్‌లో తాగునీటి సమస్య తీరుస్తాం.
3. నాగార్జున సాగర్ టైల్ ఎండ్ కాల్వలను ఆధునీకరిస్తాం.
4. గుంటూరు ఛానల్‌ను పర్చూరువరకు పొడగిస్తాం.
5. ప్రకాశం బ్యారేజీ నుండి గుంటూరు ఛానల్, అప్పాపురం చానల్, పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్‌కు నీరందిస్తాం.
6. పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్‌ను తుర్లపాడు నుండి పొడగిస్తాం.
7. పెదనందిపాడు, ప్రత్తిపాడు, కానుమాను, పర్చూరు, చిలకలూరిపేట రూరల్‌లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం.
8. నల్లమడ డ్రెయిన్‌ను ఆధునీకరిస్తాం.
9. మెడికల్, పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేస్తాం.
10. నర్సారావుపేట-చీరాల మధ్య 4లైన్ల రోడ్డువేస్తాం.
11. మంచినీటి రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం.
12. విప్పర్ల మంచినీటి చెరువును రిజర్వాయర్‌గా మారుస్తాం.
13. నాగార్జున సాగర్ కుడి కాల్వకు సకాలంలో నీళ్లిస్తాం.
14. పేరేచర్ల-సత్తెనపల్లి-కొండమోడు 4 లైన్ల రోడ్డు చేస్తాం.
15. రైల్వే గేటుపై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తాం.
16. కృష్ణా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాం.
17. రాజధాని రైతులకు న్యాయం చేస్తాం.
18. రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తాం.
19. రాజధాని మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తాం.
20. తెనాలి నియోజకవర్గానికి ప్రకాశం బ్యారేజీ నుండి నీరు తెచ్చేందుకు పైప్‌లైన్ పనులు పూర్తి చేస్తాం.
21. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీరు అందిస్తాం.
22. కొలకలూరులో 5 వేల ఎకరాలకు నీరందిస్తాం.
23. బకింగ్ హెూం కెనాల్ ద్వారా నీరందిస్తాం.

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేధించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# దళితుల్ని ఆదుకున్న ఏకైక పార్టీ టీడీపీ

## హిందూపురంలో నందమూరి బాలకృష్ణ ప్రచారం

## ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు అందజేత

హిందూపురం (చైతన్యరథం): దళితులకు రాజకీయ అవకాశాలు కల్పించి... వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, దళితులకు తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హిందూపురంలో పర్యటించిన ఆయన... వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా నిర్వహించిన షెడ్యూల్ కులాల ఆత్మీయ సమావేశంలో, కూటమి టీడీపీ ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథితో కలిసి పాల్గొన్నారు. అనంతరం బాలయ్య మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే దళితులకు గుర్తింపునిచ్చేలా పార్లమెంట్ స్పీకర్‌గా బాలయోగిని నియమించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ... ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. దళితులపై ఎస్సీ,ఎస్టీ





అట్రాసిటీ కేసులు నమోదు చేయడం వైసీపీ పాలనలో మాత్రమే చూశామన్నారు. మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిని చేసి అతని చావుకు కారణమైయారని, మాస్క్ పెట్టుకోలేని కారణంగా చీరాలలో కిరణ్ అనే యుకుడ్ని కొట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన వరప్రసాద్‌కు శిరోముండన చేశారని మండిపడ్డారు. దళితులపై కేసులు పెట్టి హింసించిన జగన్ ప్రభుత్వం, మరొకసారి అధికారంలోకి వస్తే ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. దళితులకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా చైతన్యవంతులై వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాలయ్య...

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నందమూరి బాలకృష్ణ ఆదివారం సాయంత్రం హిందూపురంలో మైనారిటీ సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఈ సమయంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతున్న ప్రతిఒక్కరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీకే పార్థసారథి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ప్రేమ! పగ!!

వైకాపాది పేదల ప్రభుత్వమని చెప్పుకోవడానికి జగన్ సిగ్గుపడాలి! కాని -'సిద్ధం' ప్రచార వేదికల నుంచి నిస్సిగ్గుగా 'మీ బిడ్డ ఎప్పుడూ పేదల పక్షమే'నని జగన్ ప్రకటిస్తుంటే -పేదరికం భగ్గుమంటుంది. నిరుపేదలు సిగ్గుపడుతున్నారు. 'పేదల వ్యతిరేకులను ఓడించి సంక్షేమాన్ని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా?' -అంటూ కొనకసమిట్ట సిద్ధం వేదికనుంచి జగన్ కపట ప్రేమ చూసి రాష్ట్రమే సిగ్గుపడింది. పదుల సంఖ్యలో సిగ్గుమాలిన అబద్ధాలను వల్లిస్తూనే -'ఈ ఎన్నికలు రాబోయే మీ ఐదేళ్ల భవిష్యత్ నిర్ణయిస్తాయి' అన్నాడు జగన్. నిజానికి ఇది -రాష్ట్ర ప్రజలకు ఓ హెచ్చరిక! ఓ సూచన!! ఒకింత జాగ్రత్త!!! గడచిన ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి ఎంత అగాధానికి పోయిందో సమీక్షించి ఓటేయమన్నది హెచ్చరిక. పేదల పక్షపాతినని పదేపదే ఢంకాబజాయిస్తూనే.. మంచి చేస్తేనే ఓటేయమని అడగడం సూచన. తనకు ఓటేస్తే -వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఇంకెంత అధఃపాతాళానికి తీసుకెళ్తాడో చెప్పకనే చెప్పే జాగ్రత్త! పాలక మహాశయుడు మరో మాటా అన్నాడు. ఇది -పిల్లల బడులు, అక్క చెల్లెల సాధికారత, అవ్వా తాతల సంక్షేమం, రైతు భరోసా కొనసాగాలా? మోసపోయి వెనక్కిపోవాలా? అని నిర్ణయించే ఎన్నికలని. ఆయన రాసుకొస్తున్న స్క్రిప్ట్ గొప్పగా ఉండొచ్చు. రాష్ట్రాభివృద్ధిలో ఆ గొప్పలు కనిపించడం లేదన్నది నిజం. తియ్యని మాటలు, చేదు అనుభవాల మధ్య ఓటరు విజ్ఞత ప్రదర్శించాల్సి ఉంది.

జలగలు సైతం అసూయపడేంత బలంగా -పేదల రక్తమాంసాలను జగనన్న జుర్రేశాడన్నది ఆంధ్ర ప్రజకు అనుభవైకం. అసమర్థ ప్రభుత్వ విధానంలో అన్నివైపుల నుంచీ పేదలు, నడిమింటికి నిలువెత్తు అన్యాయం జరిగిందనడానికి -ప్రస్తుత జీవన ప్రమాణస్థాయి కొలమానం కాకపోదు. 'తలసరి ఆదాయం' ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలన్నింటా ఆంధ్రది అథమస్థాయి. ద్రవ్యోల్బణం కట్టలు తెంచుకున్న దశలోనూ -ప్రజలను పీక్కుతున్న ప్రభుత్వాన్ని ఎవరు మాత్రం క్షమిస్తారు. పప్పులు ఉప్పులు, కూరగాయలు కోడిగుడ్లు, పాలు నూనెలు, చేపలు చికెన్లువంటి నిత్యావసరాలన్నీ పేదోడికి అందనంత ఎత్తు. అప్పుడు -'అయ్యో, పేదలు' అని జగన్ అనలేదు. సదా సంక్షేమ మంత్రాన్ని జపించే సర్కారూ -సమీక్షించాలన్న ఇంగితానికి పోలేదు. తన అసమర్థ పాలనవల్లే -పూట మెతుకులకు పేదలు దిక్కులు చూస్తున్నారన్న జాలీ కలగలేదు. జీవన ప్రమాణస్థాయి పడిపోయి -తల్లడిల్లుతున్న పేద కుటుంబాల ఆకలి తీర్చేందుకు బటన్ నొక్కుదామనీ పాలకుడికి అనిపించలేదు. 'నాడు-నేడు'గా చెప్పుకునే బహుబాగు బడుల్లో పాలకుడి పేరుచెప్పి వడ్డించే గోరంత ముద్ద కూడా -అవసరమైన కేటాయింపులు లేక అధ్వాన్నమైతే పట్టించుకున్న పాపాన పోలేదు. సార్వజనీనంగా అందాల్సిన 'రేషన్' భరోసా కుత్తుక కోసిందీ పాలకుడే! గద్దెనెక్కిన మరుసటి ఏడాదినుంచే -కందిపప్పు కోటాను కుదించి, కిలో ధరను రూ.40 నుంచి రూ.67 చేసిందీ సర్కారే. పంచదారను కిలోకి రూ.7 పెంచి.. రేషన్ మీద ఆధారపడిన 1.23 కోట్ల పేదలను ఊద్చికొట్టిందెవరు? ప్యాలెస్ గడపదాటి పేదలతో మమేకంకాని పాలకుడికి -పేదల కూటి కష్టాలెలా తెలుస్తాయి? ధరల నియంత్రణకు లేశమాత్రమైనా ప్రయత్నించాలన్న ఆలోచన ఎందుకు పుడుతుంది? పేరుగొప్ప నవరత్నాలను ప్రజలపై రుద్ది -ఆ వంకన 'చెత్త' నిర్ణయాలతో బడుగులపై బండ మోపిందెవరు? '130సార్లు బటన్ నొక్కాను, 175 సీట్లివ్వండి' అంటూ ఫక్తు రాజకీయ వ్యాపారానికి దిగిన జగన్ మాయమాటల్లోని ప్రేమ పేద ప్రజలకు బాగానే అర్థమైంది. ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలపై సర్కారు మోపిన భారం -లక్ష కోట్ల పైమాట! అందుకే -జగన్ ఇచ్చినదెంత? అడ్డదారుల్లో గుంజినదెంత? అని సామాన్యుడూ లెక్కలేసుకున్నాడు. తనకున్నంతలో తిరిగి ఇచ్చేయడానికి 'సిద్ధ'మయ్యాడు!!

విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని పేదలపై ప్రేమ చూపించిన జగన్ -ట్రూ అప్, ఇంధన సర్దుబాటంటూ రూ.24,856 కోట్లమేర లాగిపెట్టి కొట్టాడు. మళ్ళీ అధికారమిస్తే ఇంకో రూ.12,401 కోట్లు పిండడానికీ పూర్వ ప్రణాళిక గీసిపెట్టాడు. పెట్రోలు, డీజిల్పై అదనపు వ్యాట్, సెస్సులు పెంచి -ఖజానాకు జమ చేసుకొన్న మొత్తం రూ.20 వేల కోట్లు. పేదోడు ఎర్రబస్సు ఎక్కడానికీ ప్యాంటు తడుపుకనేంతగా మూడుసార్లు ఛార్జీలు పెంచి రూ.5వేల కోట్ల పైచిలుకు బండమోపిందీ ఈ జగనే. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి అద్భుత పారదర్శక విధానం తెస్తున్నామంటూ మాఫియా శక్తులకు కోరలు తొడిగిన జగన్ సర్కారు- అమ్మకాల రూపేణా జనం జేబులు చింపి వసూలు చేసింది రూ.4.200 కోట్లు. నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీల పేరిట తలా పదివేల వసూలుకు కక్కుర్తి పడిందీ జగన్ సర్కారే. పేద, మధ్యతరగతి వర్గాలను ఇంతగా పిడిగుద్దులు గుద్దిన జగనే -'మీ బిడ్డ ఎప్పుడూ పేదల పక్షమే. జగనుకు ఓటేస్తేనే పథకాల కొనసాగింపు. బాబుకు వేస్తే పథకాల ముగింపు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల భవిష్యత్ నిర్ణయిస్తాయి' అంటూ నిర్లజ్జగా మాట్లాడటాన్ని ప్రేమనుకోవాలా? పగనుకోవాలా? రాష్ట్ర ప్రజలే నిర్ణయించుకోవాలి!!

## మాటకు మాట



**సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు: అంబటి రాంబాబు**



కామన్‌మేన్: వింటున్నారు కదాని.. డ్రామా ఆర్టిస్టులు డైలాగులు ఎక్కువ చెప్తే సీన్ చెండాలమైపోద్ది. 'నైతిక హక్కు' అన్న పదాన్ని వాడే నైతిక అర్హత వైసీపీకి ఉందా? దాని అర్థం మీకు తెలుసా?

**అ.రా: లావు కృష్ణదేవరాయులు మా పార్టీ నుంచి వెళ్లి సైకలెక్కాడు.**

కా.మే: అందుకు అర్హతుండాలి. నీకు లేనిదే అది.

**అ.రా: 175 స్థానాల్లో గెలిచి మళ్లీ వైఎస్ జగనే ముఖ్యమంత్రి అవుతారు.**

కా.మే: అరే.. భ్రమల్లోంచి బయటకు రండిరా బాబూ..

**అ.రా: విమర్శలు ఘాటుగా చేస్తాను. దిగజారి మాట్లాడను.**

కా.మే: చేతలే దిగజారుడని మాకూ తెలుసు. అదేంటో నువ్వెంత సీరియస్‌గా మాట్లాడితే అంత కామెడీ అయిపోతుంది బాసూ!

**అ.రా: ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో చంద్రబాబు ఫ్రస్టేషన్లో ఉన్నారు.**

కా.మే: ఫలితాలు రానివ్వు. మీరంతా స్టేషన్లో ఉందురుగాని.

**అ.రా: డబ్బుల కోసం కక్కుర్తిపడే అవసరం నాకు లేదు.**

కా.మే: నీ కక్కుర్తి దేనికో మాకు తెలీదా? ఆడియో విన్నాంగా. మళ్లీ ఎందుకు నొక్కిచెప్పి.. కెలుక్కుంటావ్!!

## ఎన్నికల సంఘం..

# విశ్వసనీయత నిలపాలి

**ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా కొందరు అధికారులు అధికార పార్టీ సేవలో తరిస్తున్నారు. ఇది గ్రహించిన కేంద్ర ఎన్నికల సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ముగ్గురు కలెక్టర్లు, ఒక ఐజీ, ఐదుగురు ఎస్పీలపై ఇప్పటికే బదిలీ వేటు వేసింది. ఏపీలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరగాలంటే ఇంకా 22మంది అధికారులను పక్కన పెట్టాల్సి ఉందని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. జగన్‌రెడ్డి ఆడుతున్న జగన్నాటకానికి సీఎస్ వంతపాడుతున్నారన్న అభియోగాలు లేకపోలేదు. పైగా -ఎన్నికల సంఘం పక్కన పెట్టినవారి స్థానాల్లో జగన్ భక్తులైన అధికారులనే మళ్లీ ఎంపిక చేశారు. స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహించాలన్న ఈసీ ఆదేశాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెవికి ఎక్కడం లేదు.**



అఖిల భారత సర్వీసు అధికార్లు -ముఖ్యమంత్రి మెప్పుకోసం వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారా? రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవిస్తామని ప్రమాణం చేసి -తమస్థాయి దిగజార్చుకుని ప్రవర్తిస్తున్నారా? రాష్ట్ర పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్న విజ్ఞులు ఔననే అంటున్నారు. అఖిలభారత సేవల చట్టం ప్రకారం ఈ అధికారులకు విశేషాధికారాలు వున్నాయి. వీరికి రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన హక్కులు, అధికారాలు సామాన్యమైనవి కావు. ముఖ్యమంత్రిస్థాయి నిర్ణయాలకూ అడ్డుపడే అధికారం బిజినెస్ రూల్స్‌రూపంలో వీరికి దఖలు పడింది. నిబంధనలు ఒప్పుకోవంటూ ముఖ్యమంత్రుల ఫార్మాట్‌నే సున్నితంగా తిరస్కరించిన అధికారుల శకం అంతరించి, రాజకీయ బాసులతో కలసి అవినీతి మడుగులో ఈదులాడే సంతతి నేడు ప్రజాస్వామ్య నవనాడులను కదలబారుస్తుంది. గతంలో ఎన్నడూలేని విధంగా సివిల్ సర్వెంట్లు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపుతున్నారు. ఆయనే మాటే శాసనం. చెప్పిందే చట్టమన్న చందాన వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ళ జగన్ అరాచక, అవినీతి, అణచివేతకు కొమ్ము కాస్తూ విపక్షాలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు సమాధికట్టి పోలీస్ రాజ్యం స్థాపించారు. పోలీసు వ్యవస్థ తీరుపై హైకోర్టూ తీవ్రవ్యాఖ్యలు చేసింది. పోలీసు అధికారులను నియంత్రించలేకపోతే డీజీపీ రాజీనామా చేయాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా? అని హైకోర్టు పదే పదే ప్రశ్నించింది.

ఇప్పుడు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా కొందరు అధికారులు స్వామి భక్తిని వీడటం లేదు. అధికార పార్టీ సేవలో తరిస్తున్నారు. ఇది గ్రహించిన కేంద్ర ఎన్నికల సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ముగ్గురు కలెక్టర్లు, ఒక ఐజీ, ఐదుగురు ఎస్పీలపై ఇప్పటికే బదిలీ వేటు వేసింది. ఏపీలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరగాలంటే ఇంకా 22మంది అధికారులను పక్కన పెట్టాల్సి ఉందని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరుపేదలకు ప్రతి నెలా ఇవ్వాల్సిన పింఛన్లను రాద్ధాంతం చేసి జగన్‌రెడ్డి ఆడుతున్న జగన్నాటకానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వంతపాడుతున్నారన్న అభియోగాలు లేకపోలేదు. పైగా -ఎన్నికల సంఘం పక్కన పెట్టినవారి స్థానాల్లో జగన్ భక్తులైన అధికారులనే మళ్లీ ఎంపిక చేశారు. స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహించాలన్న ఈసీ ఆదేశాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెవికి ఎక్కడం లేదు.

రాజ్యాంగ నిబంధనలు, చట్టాలకు లోబడి పనిచేయవలసిన అఖిల భారత సర్వీసు అధికారులు అందుకు విరుద్ధంగా పభువుల అనుగ్రహం పొందడానికి తాపత్రయపడితే ఏంజరగాలో ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు అదే జరిగింది. ముఖ్యమంత్రిని మెప్పించి ముఖ్యమైన పోస్టింగుల కోసం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దిగజారి ప్రవర్తించిన పరిణామమే కొందరు అధికారులపై బదిలీ వేటుపడింది. అఖిల భారత సర్వీసు అధికారులు విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరిస్తారని చాలామంది భావిస్తారు. కానీ అందుకు భిన్నంగా కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మరింత దిగజారి ప్రవర్తించడం అత్యంత దారుణం. ముఖ్యమంత్రిని సంతోష పెట్టడం ముఖ్యమా? లేక ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకొని విచక్షణతో నిబంధనలు, చట్టాలకు లోబడి వ్యవహరించడం ముఖ్యమా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలే అమలు జరుగుతాయి. కానీ ఆ నిర్ణయాలు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలి. అలా జరగనప్పుడు అభ్యంతర పెట్టవలసిన బాధ్యత అధికారులపై ఉంటుంది. విధి నిర్వహణలో నిబంధనలు, ధర్మాన్ని, చట్టాన్ని పాటించని పక్షంలో ఏంజరగాలో అదే జరిగింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు అంతరాత్మ ఉండాలి. వారు జీతాలు, ఇతరత్రా సౌకర్యాలు పొందుతున్నది ప్రజల సొమ్ముతోనే కదా? నవ్విపోదురుగాక నాకేటిసిగ్గు అన్న రీతిలో ఆంధ్రప్రదేశ్‌లో కొంతమంది అధికారుల ప్రవర్తన ఉంది. చట్టాలకు, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన అఖిల భారత సర్వీసు కొందరు ఉన్నతాధికారులు జగన్‌రెడ్డి పాపాల్లో పాలుపంచుకోవడం విషాదం. జగన్‌రెడ్డి దీవెనలుంటే చాలు, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అన్నవిధంగా కొందరు అధికారులు విర్రవీగారు. ఆ మధ్య ఇది రాష్ట్రమేనా? ఇక్కడ చట్టం అమలవుతోందా? అని హైకోర్టు ధర్మాసనం రాష్ట్ర మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్‌ను హైకోర్టుకు పిలిపించి ప్రశ్నించాల్సి వచ్చిందంటే శాంతి భద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. డీజీపీగా వున్నవ్యక్తి హైకోర్టు ధర్మాసనం ముందు నిలబడి సెక్షన్ 151 అంటే అర్థమేమిటో చదవాల్సి రావడం డీజీపీకే కాదు, మొత్తం పోలీసు వ్యవస్థకే అవమానం? ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ పరిస్థితిని కేంద్ర ఎన్నికల సంఘం చూస్తూ ఊరుకొంటుందా? అఖిల భారత సర్వీసు అధికారులు చరిత్రలో నిలిచిపోవాలిగానీ, చరిత్రహీనులుగా మిగిలిపోకూడదు. ప్రజాస్వామ్యాన్ని బాహాటంగా చెరబడుతున్న వారిపై అధికారాలు ఉండి కూడా చర్యలు తీసుకోని వ్యవస్థలు ఉన్నా ఒక్కటే, లేకపోయినా ఒక్కటే? ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలపైనే ఉంది.

**-నీరుకొండ ప్రసాద్**

ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీస్ వ్యవస్థలో రుగ్మతలు రూపు మాపి, విలువలు పునరుద్ధరించాలని, తాము కోల్పోయిన ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించుకొవాలని, దాపరికంలేని విధానాలు అవలంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల ఢిల్లీ సదస్సు తీర్మానించి ఎన్నో ఏళ్లు గడిచింది. ప్రభుత్వానికి చుక్కానిగా వ్యవహరించవలసిన పౌరసేవల సివిల్ సర్వీసు అధికారుల వ్యవహార శైలి మార్చి వ్యవస్థనే రాజకీయ సాధనంగా దిగజార్చిన వైనం తాలుకా దుష్ఫలితాలు జగన్ పాలనలో కళ్లకు కడుతున్నాయి. ఒత్తిళ్లను ప్రతిఘటించలేని ఐఏఎస్. ఐపీఎస్‌లు సర్వీసులో కొనసాగడం వల్ల ఎవరికి ప్రయోజనం. ప్రజల, రాష్ట్ర ప్రయోజనాల కొరకుకాకుండా తమ ప్రయోజనాలె పరమావధిగా వ్యవరించడం అఖిల భారత సర్వీసు వ్యవస్థకే అవమానకరం. ఎన్నికల వ్యవస్థ నేడు విశ్వసనీయత కోల్పోయింది. ఎన్నికల నిర్వహణపట్ల కొడిగట్టిపోతున్న ప్రజల నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టాలంటే ఆ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళించాల్సిందే. ఈసీలో వ్యవస్థీకృత మార్పులు అనివార్యమని సామాజికవేత్తలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. నీతివంతమైన పాలనకు బాటలు వెయ్యాల్సిన ఎన్నికల వ్యవస్థ సమర్థవంతంగా వ్యవహరించాలి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం ముసుగులో ఎన్నికల వేళ నాట్యమాడుతున్నది దాదాగిరి ధనస్వామ్యమే. దాని ధాటికి సమస్త యంత్రాంగాలు సర్వభ్రష్టమైపోతున్నాయి. రాజ్యాంగ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ సమర్థవంతంగా వ్యవహరించని పక్షంలో మొత్తం పరిపాలనా వ్యవస్థే కుప్పకూలనున్నది. ధనబలం, కండబలం అంతమొందించకపోతే స్వేచ్ఛాయుత ఎన్నికలకు అర్థం ఉండదు. భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం తక్షణావసరంగా మారింది. సమాజశ్రేయాన్ని, దేశాభివృద్ధిని కాంక్షించేవారికి స్వతంత్ర, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థే భరోసాగా నిలిస్తుంది. శేషన్ పదవీకాలంలో రాజకీయ పార్టీలను వణికించారు. ఎన్నికలను న్యాయబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఆయన చేసిన కృషి నిరుపమానం. రాజకీయ పార్టీలు చేసే ప్రజాస్వామ్య దోపిడీని నేను అంగీకరించనని, ఎన్నికల కమిషన్ ఎవరి జేబు సంస్థ కానేకాదని ప్రజలకు మొదటిసారి తెలియచెప్పిన వ్యక్తి టిఎన్ శేషన్. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిజాతీయిల పెంపుదలే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకోవాలి. రాజకీయ అవినీతే దేశంలోని అన్నిరకాల అవినీతికి కారణభూతం అవుతుంది. అన్ని రాజకీయ పక్షాలను సమానంగా చూడటం ఎన్నికల సంఘం భాధ్యత. కఠినాతి కఠినమైన నిర్ణయాలతో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేరు. ఎంతో రికార్డువున్న ఎన్నికల వ్యవస్థపై వున్న విశ్వసనీయతను నిలబెట్టాలి. నిష్పక్షపాతంగా వ్యవహరించి మసకబారిన ప్రతిష్ఠను తిరిగి ప్రతిష్ఠించాల్సిన అవసరం ఈసీపై ఉంది.



# బలవంతంగా వేసే కండువాలు నిలబడవ్ ప్రకాష్ రెడ్డి

**- చేతైనేతే మీ కార్యకర్తల కాళ్లు పట్టుకుని క్షమాపణ చెప్పుకో**

**- మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం): బలవంతంగా పార్టీ కండువాలు వేస్తే ఎక్కువ రోజులు నిలబడవని.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత హితవు పలికారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు మరింత జోరందుకున్నాయి. తాజాగా రామగిరి, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల నుంచి సుమారు 110 కుటుంబాల వైకాపా నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరారు. తిమ్మాపురం, అనంతపురం, వెంకటాపురం క్యాంపు కార్యాలయాలలో వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఈ వలసలు చూసి.. వణికిపోతున్నార న్నారు. పార్టీ నుంచి నాయకులు వెళ్లకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ఇలాంటి పనులే చేశారని.. ఇప్పుడు కూడా ఇలాంటి బెదిరింపులేంటని ప్రశ్నించారు. రాప్తాడు పంచాయతీ వైకాపా సర్పంచ్ అభ్యర్థి సాకే పెన్నోబులేసు నిన్న వైకాపా నుంచి టీడీపీలోకి చేరగా.. ఎమ్మెల్యే మనుషులు బలవంతంగా మళ్లీ వైసీపీ కండువా వేయగా వారు తిరిగి టీడీపీ లోకి వచ్చారు. మేము పార్టీలో ఉండమని చెబుతున్నా.. ఎందుకిలా వారిని బెదిరిస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టే మీరు ఎంత దిగజారిపోయారో అర్థమవుతోందన్నారు. మీకు చేతైనతే మీ పార్టీ నాయకులు, కార్యకర్తల కాళ్లు పట్టుకుని క్షమాపణ కోరుకోవాలన్నారు. అప్పుడైనా ఈ వలసలు తగ్గుతాయన్నారు. లేదంటే ఎన్నికల్లోపు మీ పార్టీలో నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఉండరని సునీత అన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి

**కడపలో మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారం**



కడప (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించాలని కడప నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆర్. మాధవిరెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని 48వ డివిజన్ చౌటపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె భర్త శ్రీనివాసర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని కోరారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కిపోయిందన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ శివారెడ్డి, బూత్ ఇన్‌ఛార్జ్ పుల్లారెడ్డి, వీరారెడ్డి, సూరారెడ్డి, పూత్తా వెంకటసుబ్బారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ధూపం రాజు సుధాకర్, ఓబులేసు ఓబయ్య, సుబ్బరాయుడు, సూరా రెడ్డి తదితరులు నాయకులు పాలుగోన్నారు.

# ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన యార్లగడ్డ

**ప్రజలతో మమేకం అవుతూ ఉద్ధృతంగా పర్యటన**

గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గడపగడపకు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో జనప్రభంజనం మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను వింటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఎన్నికల ప్రచారం ముందుకు సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారానికి హాజరయ్యారు. రాబోయే ఎన్డీయే కూటమి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న పథకాలను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ ప్రణాళికను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, సమాజంలో ప్రతి పౌరుడు భాధ్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయగల సమర్థుడు నారా చంద్రబాబునాయుడని ఆయన్ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు 18 సం?లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500, తల్లికి వందనం కింద చదువుతున్న ప్రతి చిన్నారికి సంవత్సరానికి రూ. 15 వేలు, ప్రతి పేదకుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు,



అవ్వతాతలకు ఏప్రిల్ నెలనుండే నెలకు రూ.4,000 పింఛన్లు, నిరుద్యోగ యువతకు సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పన తదితర పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అందించి పేద ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలోని పేదలను గుర్తించి 15 వేల మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని, రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను చట్టబద్ధంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి యువతకు ఉద్యోగం, ఉపాది కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# వైసీపీ హయాంలో అభివృద్ధి ఎక్కడేసిన గొంగళి అక్కడే

**నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం**

నెల్లూరు (చైతన్యరథం) : టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం ఏ.సి సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్స్‌తో కలిసి కోటంరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, ఎన్నికల్లో వైసీపీను ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని మండిపడ్డారు. వైసీపీ ప్రజాప్రతినిధులు భూదందాలు, ఇసుక, మట్టి దోపిడీ చేసి రూ. కోట్లు కొల్లగొడుతున్నారు. తర్వలో జరగనున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పి వైసీపీని ఇంటికి సాగనంపాలని



కోరారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# గ్రామ రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తాం

***- సత్యానందరావు, హరీష్ మధూర్‌ల వెల్లడి***

కొత్తపేట (చైతన్యరథం) టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామ రూపురేఖలు మారేలా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని టీడీపీ కూటమి అభ్యర్థులు బండారు సత్యనందరావు, గంటి హరీష్ మధూర్ లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇరువురు నేతలు నియోజకవర్గంలోని కొత్తపేట మండలం గంటి గ్రామంలోని పల్లిపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... టీడీపీ



మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, అభివృద్ధి చేయడంలో అధికార పార్టీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహించారని అన్నారు. నేషనల్ హైవేకు సమీపంలో ఉన్న గంటి గ్రామాన్ని హైవేకు చేరుకునేలా ఏటిగట్టును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో కావాల్సిన అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హరీష్ తెలిపారు.

# శ్రీరామ్‌కు ఉన్న మెచ్యూరిటీ.. ఆ వయసులో నాకు కూడా లేదు

**వారి రక్తం.. పెంపకంలోనే అది ఉందనుకుంటున్నా: బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ - ధర్మవరానికి సత్యకుమార్ గెలుపు చాలా అవసరం : తాడిమర్రి, బత్తలపల్లి మండల నాయకులతో పరిటాల శ్రీరామ్**

ధర్మవరం (చైతన్యరథం): పరిటాల శ్రీరామ్ కు ఉన్న పరిజ్ఞానం.. అంత పరిపక్వత ఆ వయసులో నాకు కూడా లేదని బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ అన్నారు. తాడిమర్రి, బత్తలపల్లి మండల నాయకులకు బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ తో పరిటాల శ్రీరామ్ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తాడిమర్రి మండల నాయకులను శ్రీరామ్.. సత్యకుమార్ కు పరిచయం చేశారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యల్ని కూడా వివరించారు. మరోవైపు బత్తలపల్లిలో జరిగిన సమావేశంలో మండల నాయకులను పరిచయం చేశారు. ఈసందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ శ్రీరామ్ మాట్లాడుతున్న మాటలు.. ఆయన ఆలోచించే తీరు చూస్తుంటే ఇంత మెచ్యూరిటీ, అంత పరిజ్ఞానం నాకు కూడా ఆ వయసులో లేదన్నారు. ఎన్నో ప్రాంతాలు తిరిగి, సుదీర్ఘ రాజకీయం తరువాతనే నాకు చాలా విషయాల మీద అవగాహన వచ్చిందన్నారు. కానీ శ్రీరామ్ ఇంత పరిపక్వతతో ఉన్నారంటే ఆయనకు అది తండ్రి వారసత్వం, తల్లి పెంచిన విధానం నుంచి వచ్చింటుందన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే చాలా అహకారంతో మాట్లాడుతున్నారని.. ఆయనకు రాజమండ్రి జైలు లేదా మరేదైనా జైలులో బెర్త్ ఖరారు అయినట్లు ఉందన్నారు. నేను ధర్మవరం



అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో కట్టుబడి ఉన్నానన్నారు. నేను స్థానికంగా కొన్ని సందర్భాల్లో లేకపోయినా.. ఇక్కడ నా స్థానంలో శ్రీరామ్ ఉంటారని సత్యకుమార్ అన్నారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ ఇక నుంచి మనకు సత్యకుమార్ ముఖ్య అతిథి కాదని.. ఆయన మనతో పాటు ఉండే నాయకుడన్నారు. తొలిసారి ధర్మవరం నియోజకవర్గంలో ఒక బీసీ అభ్యర్థికి అవకాశం వచ్చిందని ఆయన్ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఐదేళ్లుగా మనం గ్రామాల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డామని.. అలాగే ఎన్నో తీరుస్తామని హామీ ఇచ్చామన్నారు. ఇవన్నీ తీరాలంటే కచ్చితంగా సత్యకుమార్ గెలవాలన్నారు. తాడిమర్రి మండల కేంద్రంలో నిర్దాక్షిణ్యంగా ఇళ్లు కూల్చివేశారన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు. వీటికి బుద్ధి చెప్పే టైం వచ్చిందని శ్రీరామ్ అన్నారు. మరోవైపు గ్రామాల్లో ప్రతి చెరువుకు నీరు రావాలని.. ప్రతి కాల్వను కలుపుతూ నీరు పారించిన ఘనత వాజ్ పెయ్ కే దక్కుతుందన్నారు. అలాంటి పార్టీ నుంచి వచ్చిన సత్యకుమార్ పై మన చెరువులకు నీరిచ్చే బాధ్యత కూడా తీసుకుంటారని అన్నారు. ఇక్కడ ఉద్యాన పంటల పై ఎంతో మంది ఆధారపడ్డారని.. దానిపై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయన్నారు. చెరువులకు నీరు వస్తే మొత్తం గ్రామాలకు గ్రామాలు బాగుపడుతాయన్నారు. ఇవన్నీ జరగాలంటే... సత్యకుమార్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏదో బీజేపీ అభ్యర్థి పోటీ చేస్తున్నారు లే.. మనం గెలుస్తాంలే అనే గర్వంతో వైసీపీ నాయకులు ఉన్నారని.. వాటిని పటా పంచలు చేస్తూ గెలిపి చూపిద్దామని శ్రీరామ్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# ముమ్మాటికి జగన్ బ్రాహ్మణ ద్రోహే

*- మండిపడ్డ టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్*




కొత్తపేట (చైతన్యరథం) : టీడీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణుల సంక్షేమానికి అమలు చేసిన 11 పథకాలను రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్... ముమ్మాటికీ బ్రాహ్మణ ద్రోహనని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ వ్యాఖ్యానించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో హిందూ దేవాల యాలు, అర్చకులపై దాడులు జరుగుతున్నాయని, అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. ఆదివారం కొత్తపేట నియోజకవర్గంలో టీడీపీ నేత బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో టీడీపీ సీనియర్ నేత ఏవి రమణతో కలిసి బుచ్చిరాం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 150కిపైగా దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు సబ్సిడీపై రుణాలు అందించి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇప్పుడు బ్రాహ్మణ కార్పొరేషన్ నిధులను దారి మళ్లిస్తున్నారన్నారు. అర్చకులపై దాడులు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులను పోలీసులు అరెస్టులు చేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని బుచ్చిరాం ప్రసాద్ కోరారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలోని బ్రాహ్మణులపై దాడులు పెరిగిపోయాయని, బ్రాహ్మణుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేశారని టీడీపీ సీనియర్ నేత ఏవి రమణ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో బ్రాహ్మణులకు రక్షణ లేకుండా పోయిందని వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డొక్కా నాథబాబు, రాణి శ్రీనివాస్, చిలకమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మోతుకుమిల్లి శ్రీభరత్ సేవలు అవసరం

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి మోతుకుమిల్లి శ్రీభరత్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్ రాజుకు హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులను కృష్ణా జిల్లా టీడీపీ నేతలు అందజేశారు. విశాఖపట్నం ప్రజలకు మోతుకుమిల్లి శ్రీభరత్ సేవలు ఎంతో అవసరం అని రాష్ట్ర టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విశాఖపట్నం నుంచి పోటీ చేయబోతున్న టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థి మోతుకుమిల్లి శ్రీ భరత్, విశాఖపట్నం ఉత్తరం నుంచి పోటీ చేస్తున్న ఎన్.డి.ఏ కూటమి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అవయాంజనేయ స్వామి ఆలయంలో వారి ఇరువురి పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని కండువాను ఆదివారం ఉదయం విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ టీడీపీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర తదితరులు కలిసి విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి మోతుకుమిల్లి భరత్, విశాఖ ఉత్తరం అసెంబ్లీ అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్ రాజును కలిసి స్వామి వారి చిత్రపటాన్ని కండువాను అందజేసి ఇరువురిని దుశ్శాలతో ఘనంగా సత్కరించారు.

# జగన్ పాలనలో నిర్వీర్యమైన బ్రాహ్మణ కార్పొరేషన్

**రాష్ట్రాభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని కోరిన అదితి విజయలక్ష్మీ గజపతిరాజు**



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయని నియోజకవర్గ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం విజయనగరం పట్టణం 8, 31వ డివిజన్‌లలోని పద్మావతినగర్, నటరాజ్ కాలనీల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని, బ్రాహ్మణులను అన్ని విధాలుగా నాశనం చేశాడని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్యపంతులు, ద్వాదశి వేణు, వడ్లమాని సుభద్ర, వడ్లమాని శేఖర్, జంధ్యాల బుచ్చిబాబు, ప్రసాద్, సంబర సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి లక్ష్యం

*- ఎమ్మిగనూరులో ఎన్నికల ప్రచారం చేపట్టిన బివి జయనాగేశ్వరరెడ్డి*



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ కూటమి ముఖ్య ఉద్దేశమని నియోజకవర్గ టీడీపీ నేత బివి జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలోని 19వ వార్డు (ఇందిరా నగర్, ఉప్పర కాలనీ)లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించిన ఆయన ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగానే ఎన్డీయేతో పొత్తుపెట్టుకోవడం జరిగిందని, టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం, రైతులకు ఏడాదికి 20 వేలు సహాయం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి అందజేస్తారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడ రోడ్డులు లేవని విమర్శించారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ మాయమాటలు నమ్మొద్దు

**- అధికారంలోకి వచ్చేది తెలుగుదేశమే**

**- పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ అరాచక పాలన సాగుతోందని, ఆయన మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని టీడీపీ పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం వానవోలు పంచాయతీలోని తాటిమేకలపల్లి, ముత్తరాయిని తండా గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టే సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, జగన్ వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రజల్లో నమ్మకం వచ్చిందని, టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరిన పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదిగ వర్గాలకు న్యాయం చేసిందే టీడీపీ

**- బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వెల్లడి**



ఆత్మకూరు (చైతన్యరథం): స్వాతంత్ర ఫలాలు దేశంలో పేదవారు పొందాలి, ముఖ్యంగా దళిత జాతికి అందాలనే ఉద్దేశంతో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలోని ఎం.ఎం ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశానికి వారి ఆహ్వానం మేరకు హాజరై ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 30 సంవత్సరాల పాటు పార్టీలకు సేవకులుగానే దళిత వర్గాలు మెలిగాయని, 1982 నుండి దళితులకు అవకాశాలు వచ్చాయన్నారు. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత దళిత వర్గానికి అందులో ముఖ్యంగా మాదిగ వర్గాలకి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అవకాశాలు లభించాయి. ఎన్టీ రామారావు మొదలుకొని చంద్రబాబునాయుడు వరకు తెలుగుదేశం పార్టీ దళితులకు సామాజిక న్యాయం చేస్తూ వచ్చింది. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఆలోచనతో 2000 సంవత్సరంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో విభజన చట్టం తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మాదిగలకు దామాషా ప్రకారం రాజకీయంగా, ఆర్థికంగా అందరికి అన్ని అవకాశాలు కల్పిస్తుంది అని వివరించారు.

# అభివృద్ధికి చంద్రబాబు మారుపేరు

**పుట్టాసుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు**



మైదుకూరు (చైతన్యరథం): అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు అయితే అరాచకానికి నిదర్శనం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలం దిగువ నేలటూరుకు చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా ఉండి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ వారికి పిలుపునిచ్చారు. చంద్రబాబు మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆపద్బాంధవుడు!
బాబు రావాలి .. బ్రతుకులు మారాలి !!